

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





శుక్రవారం 4 ఏప్రిల్ 2025 పేజీలు 12


## హైదరాబాద్ సెంట్రల్

# వర్సిటీ వద్ద ఉద్రిక్తత

## ప్రధాన గేటు వద్ద భారీగా పోలీసుల బందోబస్తు





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఏబీవీపీ విద్యార్థి సంఘాల నేతలు మరోసారి హెచ్సీయూను ముట్టడించారు. ప్రధాన గేటు వద్ద భారీగా పోలీసుల బందోబస్తు ఏర్పాట చేశారు. దీంతో గురువారం హెచ్సీయూ రెండవ గేటు ముందు ఏబీవీపీకార్యకర్తలు ఆందోళన చేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కంచే గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ కాంగ్రెస్ సర్కారుపై విద్యార్థులు నినాదాలు చేస్తూ హెచ్సీయూ రెండవ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు.హెచ్ సీయూ గేటు దూకి లోపలికి వెళ్తేందుకు కార్యకర్తలు ప్రయత్నించారు. లోపల జరుగుతున్న పనులను అడ్డుకుంటామని ఏబీవీపీ నేతలు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు రెండవ గేటు వద్దకు చేరుకొని ఆందోళన చేస్తున్న విద్యార్థులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ క్రమంలో పోలీసులకు విద్యార్థులకు మధ్య తీవ్రమైన తోపులాట జరిగింది, పలు విద్యార్థి నేతలకు స్వల్ప గాయాలయ్యాయి.

## మహిళా కార్పోరేటర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన

# ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని అరెస్ట్ చేయాలి

- చట్ట పరంగా చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యే వాఖ్యలను సభ్య సమాజం ఖండించాలి
- సుధీర్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి
- రాజకీయాలకు అతీతంగా ఎల్బీనగర్ అభివృద్ధికి ముందుకు సాగుతున్నాం

వివరాలు 2లో



## 180 రోజులు పూర్తయిన స్పెషల్ డ్రైవ్!

- 3185 కిలోమీటర్ల పైపులైన్, 2.50 లక్షల మ్యాన్ హోళ్లలో డీ-సిల్టింగ్ పనులు
- సమష్టి కృషి వల్లే మంచి ఫలితాలన్న ఎండీ అశోక్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ-హైదరాబాద్, ఇంకుడు గుంతల నిర్మాణమే లక్ష్యంగా జలమండలి చేపట్టిన 90 రోజులు స్పెషల్ డ్రైవ్ రెండో విడత పూర్తయింది. గాంధీ జయంతిన గౌరవనీయులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఈ డ్రైవ్ ప్రారంభమైంది. ఈ స్పెషల్ డ్రైవ్ డిసెంబర్ 31 నాడు పూర్తికావడం.. విజయవంతం కావడంతో.. సీఎం రేవంత్ రెడ్డి జలమండలి అధికారులు, సిబ్బందిని అభినందించి.. ఈ 90 రోజుల్లో మంచి ఫలితాలు రావడంతో ఈ డ్రైవ్ ను మరో 90 రోజులు పొడిగించాలని ఆదేశించారు. ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంపై ఆయన ఆనందం వ్యక్తం చేసి..వర్షాకాలం నాటికి సీవరేజ్ పైపులైన్లు, మ్యాన్ హోళ్లలో వ్యర్థాలు లేకుండా చూడాలని పేర్కొన్నారు.అప్పటి నుంచి మార్చి 30 నాటికి నగరంలోని ప్రాంతాల్లో నిర్విరామంగా డీ-సిల్టింగ్ పనులు నిర్వహించారు. అక్టోబర్ 2 నుండి మార్చి 30 నాటికి మొత్తం 180 రోజులు డీ సిల్టింగ్ పనులు చేపట్టారు. ఫలితంగా ఇప్పటి వరకు ఈ డ్రైవ్ ద్వారా 24,146 ప్రాంతాల్లో 3,185 కిలో మీటర్ల సీవరేజ్ పైపులైన్, 2.50 లక్షల మ్యాన్ హోళ్లలో డీ-సిల్టింగ్ పనులు పూర్తి చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ ఫలితంగా రోజూ వచ్చే సీవరేజ్ ఫిర్యాదులు 20 నుంచి 30 శాతానికి తగ్గాయి. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ..

మిగతా 2లో

## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీ చేసుకునేలా

# గర్భిణీలను చైతన్యపరచాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు చేసుకునేలా గర్భిణీలను ఆశా,ఏ.ఎన్.ఎం.వైద్య సిబ్బంది చైతన్యపర్చాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ ప్రోగ్రామ్ అధికారులు, ఎస్.పి .హెచ్.ఓ.లు,వైద్యాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ

మిగతా 2లో

## మహిళా కార్పోరేటర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన

# ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని అరెస్ట్ చేయాలి

- **7వ తేదీన ఎల్బీనగర్ నియోజకవర్గంలో మంత్రి పర్యటిస్తారు**
- **అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు**
- **మీడియా సమావేశంలో టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రాజకీయాలకు అతీతంగా ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ముందుకు సాగుతున్నామని, గతంలో ఎంపిగా అత్యధిక ఓట్లు వేసి గెలిపించిన ఎల్బీనగర్ నియోజకవర్గానికి కొడంగల్ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అందులో భాగంగానే కేవలం 15 నెలల్లో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టామని టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మధు యాష్కి గౌడ్ తెలిపారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కోసం ఈనెల 7వ తేదీన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎల్బీనగర్ లో పర్యటించనున్నారని ఆయన తెలిపారు. గురువారం వనస్థలిపురంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యాష్కి మాట్లాడుతూ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రోటోకాల్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తు తన ఇష్టానుసారంగా పనులకు కొబ్బరికాయలు కొడుతు అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నాడని ఇక నుంచి ఆయన ఆటలు సాగవని, అభివృద్ధి చేసేది మేమే కొబ్బరి కాయలు కొట్టేది మేమే అని వెల్లడించారు. ప్రోటోకాల్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అప్రజాస్వామికుడిగా, రాజ్యాంగానికి విరుద్ధంగా మహిళా కార్పోరేటర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ని వెంటనే అరెస్ట్ చేయాలని, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా యాష్కి పోలీస్ కమీషనర్‌ను కోరారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే తీరును సమాజం యావత్తు ఖండించాలని, నిరసించాలని సూచించారు. వెంటనే సుధీర్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని యాష్కి డిమాండ్ చేశారు. కాలనీల అభివృద్ధి, ప్రజా సంక్షేమం ముఖ్యమని, రాజకీయాలు కాదని, ఎల్బీనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన రోడ్లు, పార్కులు అన్ని ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, కానీ ఎమ్మెల్యే తప్పుడు ప్రచారాలు చేస్తు ప్రజలను తప్పు దోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నాడని తీరు మార్చుకోవాలని ఈ సందర్భంగా మధుయాష్కి హితవుపలికారు. ఈ సమావేశంలో కార్పోరేటర్లు రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, సుజాత నాయక్, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్, హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్లు నేలపాటి రామారావు, పాశం అశోక్‌గౌడ్, నాయకులు బుడ్డ సత్యనారాయణ, దాము మహేందర్‌యాదవ్, రవీందర్‌గౌడ్, శ్రీపాల్‌రెడ్డి, శశిదర్‌రెడ్డి, మంజులారెడ్డి, గణేష్ నాయక్ గజ్జి శ్రీనివాస్ యాదవ్, స్వర్ణమాధవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీ చేసుకునేలా గర్భిణీలను చైతన్యపరచాలి

**మొదటి పేజి తరువాయి :** పభుత్వం వైద్య రంగానికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని,ఆ దిశగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని ఆయన సూచించారు. ప్రతి పి.హెచ్.సి.ల్లో గర్భిణీల రిజిస్ట్రేషన్‌ల సంఖ్య పెరగాలని, ప్రభుత్వ లక్ష్యాలను ఆసుపత్రి వైద్యాధికారులు నిబద్ధతతో బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. గర్భిణీల నమోదు రిజిస్ట్రేషన్,ప్రసవాలు,వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం,రాష్ట్రీయ బాల స్వస్తియ కార్యక్రం,అసంక్రమిత వ్యాధులు,కుష్ఠ వ్యాధి నివారణ ,క్షయ వ్యాధిపై వైద్య విభాగాల వారిగా సమీక్షించారు. ఆశా,ఏ.ఎన్.ఎం.ల పాత్ర ప్రముఖంగా ఉండాలని, విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సత్వర చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో 68శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ,42శాతం ప్రసవాలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగాయని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో 72 శాతం వరకు పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఆర్.బి.ఎస్.కె. కార్యక్రమంలో ఇప్పటివరకు 147 కేసులను రిఫరల్ ఆసుపత్రులకు పంపి న్యూరో,ఆర్థో,డెంట్ ఆనీమియా కేసులకు మెరుగైన వైద్యం అందించడం జరిగిందన్నారు. జిల్లాలోని పాఠశాలలు,కళశాల విద్యార్థులకు మానసిక వ్యాధి నిపుణులద్వారా అవగాహన కల్పించి, ఆత్మహత్యలు నివారణకు ప్రత్యేక కృషి చేయాలని,ఎన్.సి.డి.ద్వారా డయాబెటిస్,బ్లడ్ ప్రెషర్,క్యాన్సర్,హార్ట్ స్ట్రోక్,బ్రెస్ట్ క్యాన్సర్‌లపై పెద్ద ఏత్తున ప్రజలకు తగిన అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా వెంకటి,జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి జయమాలిని,చల్లాదేవి,డా. సరస్వతి, జె.రాములు, నరసింహాతోపాటు జిల్లాలోని అందరు ప్రోగ్రామ్ ఆఫీసర్లు,ఎస్పీహెచ్.ఓలు,వైద్యాధికారులు పాల్గొన్నారు.

# 180 రోజులు పూర్తయిన స్పెషల్ డ్రైవ్!

**మొదటి పేజి తరువాయి :** సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ స్పెషల్ డ్రైవ్ ను ప్రారంభించామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ విజయవంతం కావడంలో జలమండలి అధికారులు, సిబ్బంది కృృషి ఎంతో ఉందని కొనియాడారు. అందరి సమష్టి కష్టం వల్లే ఇది సాధ్యమైందన్నారు. రాబోయే రోజుల్లో ఇంతకు మించి సామర్థ్యంతో కష్టపడతామని చెప్పారు. ఇదే స్ఫూర్తి తో జున్ నాటకీ మిగతా మాన్ హోల్ ళ్లు కూడా డీ సిల్టింగ్ పూర్తి చేయాలని సూచించారు.

**రోజూ వారీ పర్యవేక్షణకు డాష్ బోర్డ్:** స్పెషల్ డ్రైవ్ పనుల్ని రోజూవారీగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక డాష్ బోర్డ్ ఏర్పాటు చేశారు. సీవరేజ్ ఓవర్ ఫ్లో, కలుషిత నీరు, రోడ్లపై సిల్ట్ తదితర వాటిపై ఎంసీసీకి వచ్చే ఫిర్యాదులను ఆయా క్యాన్ నంబర్లను జీపీఎస్ ఆధారంగా గూగుల్ మ్యాప్ లో నమోదు చేశారు. ఈ నమోదు ఒక్కో ప్రాంతంలో ఎన్ని సార్లు ఫిర్యాదులు అందినవి, ఎన్నిసార్లు పరిష్కరించిన వివరాలను ఆ మ్యాప్ లో ఒక బబుల్ (బుడగ) లా కనిపించేలాగా ఏర్పాటు చేశారు. వచ్చిన ఫిర్యాదుల సంఖ్యను బట్టి.. ఆ బబుల్ పరిమాణం మారేలా ఏర్పాటు చేశారు. దీని వల్ల సమస్య తీవ్రతను బట్టి దాన్ని పరిష్కరించారు.

ఇదే కాకుండా.. అలాగే ఈ డాష్ బోర్డును ఇప్పటి వరకు శుభ్రం చేసిన పైపు లైన్ల పొడవు, మ్యాన్ హోళ్ల సంఖ్య వివరాలు ఫొటోలతో సహా.. అప్ లోడ్ చేసేలా రూపకల్పన చేశానరు. సిల్ట్ కార్టింగ్ వాహనాలు తిరిగే ప్రాంతాలు జీపీఎస్ సహకారంతో తెలుసుకునే వెసులుబాటు కల్పించామని చెప్పారు. ఎక్కడైనా కొత్త పైపులైన్ల నిర్మాణ ప్రతిపాదనను సైతం నమోదు చేసేలా రూపొందించినట్లు పేర్కొన్నారు. అన్ని రకాల రిపోర్టులను తయారు చేసి, వాటిని విశ్లేషించుకునే సౌకర్యం సైతం కల్పించారు. **మూడేళ్ల ఫిర్యాదుల విశ్లేషణ:** ఈ స్పెషల్ డ్రైవ్ పకడ్బందీగా అమలు చేసేందుకు గత మూడేళ్లలో వచ్చిన సీవరేజ్ ఫిర్యాదుల్ని విశ్లేషించారు. ప్రధానంగా వినియోగదారుల ఇళ్లల్లో చోకేజీ, రోడ్లపై సీవరేజ్ ఓవర్ ఫ్లో సమస్యల్ని గుర్తించారు. రోజూ వచ్చే ఫిర్యాదుల్లో 60 శాతం ఇవే రావడంతో వాటిపై దృృష్టి సారించి పరిష్కరించారు.

## ఐ.ఎన్.టి .ఎస్.ఓ 2వ లెవల్ పరీక్షా ఫలితాలలో నాగోల్ శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

### విద్యార్థులను అభినందించిన శ్రీ చైతన్య ఏ.జి.యం సతీష్, ప్రిన్సిపాల్ గోదాదేవి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఇటీవల జరిగిన ఐ.ఎన్.టి.ఎస్.ఓ 2వ లెవల్ పరీక్షా ఫలితాలలో నాగోల్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ చాటి ప్రశంసలందుకున్నారు. గ్రాండ్ బహుమతి పొంది ప్రతిభ చాటారు. ఫలితాలలో ప్రథమ స్థానంలో ఒకరు, రెండవ స్థానంలో ఇద్దరు, మూడవ స్థానంలో ముగ్గురు, కన్సోలేషన్ బహుమతులు 80, బంగారు పథకాలు 152, మెరిట్ సర్టిఫికెట్స్, మొత్తం 250 మంది విద్యార్థులు ప్రతిభ సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ గోదాదేవి తెలిపారు. ఈ సందర్భంగా పాటశాలలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏ. జి. యం సతీష్ ముఖ్య అతిధిగా పాల్గొని ఐ.ఎన్.టి.ఎస్.ఓ విజేతలను అభినందించి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా శ్రీ చైతన్యలో విద్యా బోధన సాగుతుందని, విధ్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా శ్రీ చైతన్య ఆధ్యాపక బృందం ముందుకు సాగుతుందన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించే విధంగా క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించడం శ్రీ చైతన్య పాఠశాల ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోదాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.యం సతీష్, ఆర్.ఐ వెంకట్‌రెడ్డి, కో ఆర్డినేటర్ రఘువంశీ, ప్రైమరీ జోనల్ కో ఆర్డినేటర్ కామేశ్వరి, ప్రిన్సిపాల్ గోదాదేవి, డీన్ చైతన్య, ఎ.ఓ క్రాంతి బాబు, సి బ్యాచ్ ఇన్‌ఛార్జ్ శ్రీధర్, ప్రైమరీ ఇన్‌చార్జ్ సుధారాణి, ప్రి ప్రైమరీ ఇన్‌చార్జ్ సురేఖ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదలు సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోండి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు 'సీఎంఆర్‌ఎఫ్' ను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. గురు వారం మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలువురు లబ్ధి దారు లకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు అల్వాల్ డివిజన్ లో 6గురు, వెంకటాపురం డివిజన్ లో 5 మంది, మౌలాలి డివిజన్ లో 2, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లో 2, మల్కాజిగిరి డివిజన్లో 4 గురు లబ్దిదారులకు మొత్తం ఏడు లక్షల నలభై నాలుగు వేల రూపాయలు మంజూరైనాయి. .ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్, జెఏసి వెంకన్న, తుపాకుల జనార్దన్, వాసగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



హిందు వాహిని కూకట్‌పల్లి బాగ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ గాయత్రీనగర్ గాంధీ విగ్రహం వద్ద గురువారం సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి మరియు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 365వ వర్ధంతి (పుణ్యతిది) సందర్భంగా వారికి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హిందు వాణి కార్యకర్తలు, వివిధ మోర్చా నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, గాయత్రి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కృష్ణారెడ్డి, చారి, సిహెచ్ వెంకటరామిరెడ్డి, గోనెల సుదర్శన్ ముదిరాజ్, నార్లపురం శ్రీనివాస్ నాగరాజుగౌడ్, జితేందర్, నరసింహ, శశి, తదితరులు పాల్గొన్నారు.

**– అల్లాపూర్, మేజర్‌న్యూస్**



తెలంగాణ ప్రభుత్వం నూతనంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి పౌరసరఫరాల శాఖ పంపిణి కేంద్రం నందు ఎమ్మెల్యే మాధవరం కృృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ .. కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.



ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని షిర్డీ నగర్ లో నాలా డీసిల్టింగ్ పను లను గురు వారం కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ పరిశీలిం చారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొ ని డ్రైనేజీ డీసిల్టింగ్ పనులు వేగ వంతం చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ శ్రీకాంత్, నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. –(మల్కాజిగిరి, మేజర్ న్యూస్:)

# సమాజ శ్రేయస్సు కోసం కృత్రిమ మేధ

## గీతం అంతర్జాతీయ గ్రీన్ ఏఐ-2025 సదస్సులో పిలుపునిచ్చిన వక్తలు







హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: సామాజిక శ్రేయస్సు కోసం కృత్రిమ మేధ (ఏఐ ని ఉపయోగించుకోవడానికి ప్రభుత్వాలు, పరిశ్రమలు ,విద్యా సంస్థల మధ్య అంతర్జాతీయ సహకారం అవసరమని విద్యావేత్తలు,నిపుణులు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'గ్రీన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇండస్ట్రియల్ అప్లికేషన్స్'(గ్రీన్ ఏఐ-2025) అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీ య సదస్సు గురువారం జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభమైంది. హైదరాబాదు లోని మహీంద్రా విశ్వవిద్యాలయ ఎమెరిటస్ ప్రొఫెసర్ అరుణ్ కుమార్ పూజారి, ఒడిశాలోని ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సచ్చిదానంద దేహూరి వంటి విద్యావేత్తలు ఈ సదస్సుకు శ్రీకారం చుట్టారు. సదస్సు సావనీర్ ను ఆవిష్కరించారు .ప్రొఫెసర్ అరుణ్ 'ఇంటర్ ప్రెటబుల్ క్లస్టరింగ్'పై లోతైన అవగాహన కల్పించే లా కీలకోపన్యాసం చేశారు. గ్రీన్ ఏఐ అభివృద్ధి చెందుతున్న రంగమని, ఇటువంటి ట్రెడింగ్ రంగం పై గీతం అంతర్జాతీయ సదస్సును ఏర్పాటు చేయడం ముదావహమన్నారు. స్థిరమైన కృత్రిమ మేధస్సు యొక్క ఔచిత్యాన్ని వివరిస్తూ, ఈ అభివృద్ధి చెందుతున్న రంగంలో అన్వేషించమని పరిశోధకులను ఆయన ప్రోత్సహించారు.ఈ సదస్సు ఏఐ, అధిక-పనితీరు గల కంప్యూటింగ్ లో కొత్త పరిశోధనా మార్గాలు, వినూత్న అంశాల తో స్ఫూర్తిస్తుందని ప్రొఫెసర్ అరుణ్ ఆశాభావం వ్యక్తపరిచారు. దక్షిణ కొరియాలోని యోన్సే విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సంగ్-బే చో వర్చువల్ గా 'డీప్ లెర్నింగ్ పై ఇటీవలి వినూత్న రచనలు: సాఫ్ట్ కంప్యూటింగ్ ల్యాబ్ యొక్క దృక్పథాల'పై కీలకోపన్యాసం చేశారు. స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తూనే ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో ఏఐ యొక్క అపారమైన సామర్థ్యాన్ని, నైతిక ఏఐ విస్తరణ అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఏఐని ఉపయోగించుకోడంలో భారతదేశం, కొరియా మధ్య సహకారం ఎందుకు ఉండకూడదని ప్రొఫెసర్ సంగ్-బే ప్రశ్నించారు. ప్రొఫెసర్ సచ్చిదానంద దేహూరి 'మెషిన్ లెర్నింగ్ లో పరేటో ఫ్రంట్ ను వెలికితీయడం'పై ఉపన్యసిస్తూ,ఏఐ-ఆధారిత పరిష్కారాలలో ఆప్టిమైజేషన్ పద్ధతులపై విలువైన అంతర్దృష్టులను అందించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య అధ్యక్షత వహించారు. సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా అతిథులను స్వాగతించి, సత్కరించారు. ప్రపంచ వ్యాప్తంగా 262 పరిశోధనా పత్రాలు ఈ సదస్సులో సమర్పించారని, వాటిలో 40 పత్రాలు స్ప్రింగర్ ప్రచురణకు ఎంపికైనట్టు సదస్సు నిర్వాహకుడు డాక్టర్ శరత్ చంద్ర నాయక్ వెల్లడించారు. మరో రెండు పోస్టర్లను కూడా ఎంపిక చేశామన్నారు.



**PASSPORT LOST**

I,P SRIHARI S/o P YADAGIRI, Age 62 years, residing at H.No. 8-2-146, Second Bazar, Kummarguda, Secunderabad-500003,
My Passport No. A213741, issued on 19/04/1990 at Secunderabad. Passport Expiry Date 18/04/2000.
On 11/02/2025, lost my passport while travelling from My Home to Monda Market Secunderabad.If Any one found pls call 6302641345

**LOSS OF DOCUMENTS**

I submit that Agreement of Sale cum General Power of Attorney with possession Registered No.17876/2006, Dated: 18.10.2006, executed by Sri. Nellanti Mallaiah in favour of Sri. M. Venkatesh, has been Lost/Misplaced by me ORIGINAL REGISTRATION SALE DEE Agreement of Sale CUM GENERAL POWER OF ATTORNEY WITH POSSESSION, has been lost by me on 17.03.2025, while traveling to L.B. Nagar to Hayathnagar after completion of office work. If found please contact No. +919849474731

# హిందూ శక్తిని ప్రదర్శిద్దాం : భజరంగ్ దళ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: కులాలకు, ప్రాంతాలకు అతీతంగా హిందువులందరూ సంఘటితం కావాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు, పిలువునిచ్చారు. పేద , ధనిక తారతమ్యాలకు తావు లేకుండా ప్రతి హిందువు ఐక్యమత్యంగా ఉండాలని సూచించారు. కొన్ని రాజకీయ పార్టీలు హిందువులను విభజించి పాలించేందుకు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. రాజకీయాలకు తావు లేకుండా హిందువులంతా ఏకమైతేనే మనుగడ సాధ్యమని.. లేదంటే రాబోవు రోజుల్లో తీవ్ర పరిణామాలు తప్పవని వారు హెచ్చరించారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బజరంగ్దళ్ విలేకరుల సమావేశం నిర్వహించింది. ఏప్రిల్ 12వ తేదీన నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర (హనుమాన్ జయంతి) గోడపత్రికలను నాయకులు ఆవిష్కరించారు. గౌలిగూడ హనుమాన్ మందిర్ నుంచి తాడ్బండ్ హనుమాన్ మందిర్ వరకు ప్రతి సంవత్సరం నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర ఈసారి కూడా రెట్టింపు స్థాయిలో, అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. రాజకీయాలు, కులాలకు అతీతంగా హిందూ శక్తి ప్రదర్శన కోసం ప్రతి ఇంటి నుంచి ఒక హిందూ కార్యకర్త తరలిరావాలని పిలువునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విడిపోతే పడిపోతామని బటేగాతో కటేగా అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని చెప్పారు. ఏక్ హై తో సేఫ్ హై సంఘటితంగా ఉంటేనే ఏదైనా సాధించగలం అనే నినాదాన్ని అనుసరించాలన్నారు. వక్ఫ్ పేరుతో దేశంలో అల్లర్లు సృష్టించేందుకు కొంతమంది పనిగట్టుకొని ప్రయత్నం చేస్తున్నారని.. అటువంటి సంఘవిద్రోహ శక్తుల విషయంలో హిందూ సమాజం జాగ్రత్తగా ఉండాలని నాయకులు చెప్పారు. తమది కానీ ఆస్తిని తాము సొంతం చేసుకునేందుకు అడ్డదారిలో తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డును నిషేధించాలన్నారు. విద్యార్థులు, మేధావులు, జర్నలిస్టులు, సమాజంలో ఉన్నటువంటి ప్రముఖులందరూ వక్ఫ్ విషయంలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఈరోజు పార్లమెంటు భవనంతో సహా, వేల సంవత్సరాల క్రితం నాటి ద్వాపర శ్రీకృష్ణ మందిరం కూడా తమదే అంటూ వక్ఫ్ బోర్డ్ ఆక్రమించుకునేందుకు కుట్రలు చేస్తుందనే విషయం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. మనకెందుకులే అంటూ చూస్తూ ఊరుకుంటే రేపు మనం ఉండే ఇల్లు కూడా వక్ఫ్ ఆస్తి అని, ఇది ఖాళీ చేయండి అంటూ నోటీసులు ఇస్తారని చెప్పారు. రాజకీయ స్వార్థానికి సాక్ష్యంగా నిలిచిన వక్ఫ్ బోర్డు పరిమితులు విస్తృతంగా పెంచారు. చట్టబిరుద్ధంగా రాజ్యాంగ విరుద్ధంగా, అనేకమైన హక్కులను కల్పిస్తూ 2013లో అప్పటి ప్రభుత్వం దేశానికి తీరని ద్రోహం చేసిందని దుయ్యబట్టారు. కాబట్టి హిందూ సమాజమంతా సంఘటితమై ఆలోచిస్తేనే క్షేమంగా ఉంటామని, లేదంటే తీవ్ర ఇబ్బందులు తప్పవని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈరోజు భాగ్యనగర్ కేంద్రంగా ప్రారంభమైన వీర హనుమాన్ విజయ యాత్ర లు రాష్ట్రంలోని ప్రతి జిల్లా.. ప్రతి మండలం.. పల్లె.. తండాల వరకు వ్యాపించిందని ఆనందం వ్యక్తం చేశారు. హిందువులందరికీ బజరంగ్ అండగా ఉంటుందని భరోసా కల్పించేందుకే కాషాయ జెండాలతో శ్రీరామ నామ జపంతో భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు నాయకులు చెప్పారు. ప్రతి హిందువు తనకు తాను సొంతంగా ఆలోచించి వాస్తవాలను తెలుసుకోవాలని.. సంఘటితమైతేనే సంక్షేమం గా ఉంటామని విషయం గ్రహించాలన్నారు. కులాలకు అతీతంగా అందరం జాగృతమైతేనే హిందువుల మనుగడ సాధ్యమవుతుందని చెప్పారు.

## హెచ్‌యుసి భూములను విక్రయాలను అడ్డుపడుతున్న విద్యార్థులపై పోలీసులు లాటి చార్జి చేయడం అమానుషం : సిందం శ్రీకాంత్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సెంట్రల్ యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం అవుతుంటే స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మౌనం ఎందుకు ఉంటున్నారని హైదర్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్ ప్రశ్నించారు.ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి, ఇచ్చిన హామీలు నెరవేర్చడం లో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంపద సృష్టించడం చాతకాక ఇప్పుడు విలువైన సెంట్రల్ యూనివర్సిటీ భూమలు అమ్ముతున్నారన్నారు. విలువైన భూములను అమ్మాలని చూడడం సిగ్గుచేటు అని సింధ శ్రీకాంత్ విమర్శించారు. యూనివర్సిటీ భూముల విక్రయాన్ని అడ్డుకోవడానికి నిరసన తెలుపుతున్న విద్యార్థులపై అమానుషంగా లాటి చార్జీలు చేసి కేసులు బనాయించడం కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. గతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణి సంరక్షణ అంటూ ఉదరగొట్టే ఉపన్యాసాలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు పర్యావరణ సంరక్షణ , వన్యప్రాణి పరిరక్షణ అనే విషయాలు గుర్తుకు లేవా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపద సృష్టించడం చేతకాక ,సెంట్రల్ యూనివర్సిటీ భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టి సొమ్ము చేసుకోవాలని చూస్తుందని విమర్శించారు. ఇదే పరిస్థితులు కొనసాగితే పర్యావరణ దెబ్బతిని రాబోయే రోజుల్లో ఢిల్లీ తరహా కాలుష్యం పెరిగి హైదరాబాద్ నగరంలో కూడా పిలవడానికి స్వచ్ఛమైన గాలి కూడా కరువై ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ రకమైనటువంటి దుర్మార్గమైన చర్యలను మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఒకవైపు బిఆర్ఎస్ పార్టీ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ ఉంటే మరొకవైపు బిఆర్ఎస్ ఎమ్మెల్యేని అని చెప్పుకునే అరికెపూడి గాంధీ ఎందుకు మాట్లాడలేదు, నిజంగా ఆయన బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటే ఇకనైనా మనం వీడి ఎమ్మెల్యే గాంధీ బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలువు మేరకు ప్రజల పక్షాన నిలబడాలని ఆయన డిమాండ్ చేశారు.

IN THE COURT OF THE
HON'BLE 1st SENIOR CIVIL
JUDGE, CITY CIVIL COURTS,
AT: HYDERABAD.
S. O. P. NO. 24 OF 2025
Between:
Keverala Priyanka Yadavand 2 others. ...Petitioners
Vs.
M/s. Muthoot Finance Limited & 3 others. ...Respondent
To,
All Concerned.
Please take notice that the above named Petitioners have filed the above said SOP to declare them as successors of the Deceased, Late KeveralaJyothi and Late Keverala Girish Khanna Yadav, R/o. H.No.1-7-913/A/1, Ramnagar, Hyderabad - 500020, Telangana State, India and if anybody has got any objection for the same, they may file their objections on 01-05-2025 before the above mentioned Hon'ble Court at 10.30 AM and if no objection is received on that day, then the Hon'ble Court will decide / adjudicate the matter on merits.
// By Order of the Hon'ble Court //
M/s. S. LEO RAJ,
C. BALAJEE& P. NEELA RAJU
Advocates
#304, H.No.6-2-941, 3rd Floor,
Moghal Emami Mansion,
Khairatabad, Hyderabad - 500004,
9849557944, 970000170
(COUNSERL FOR THE
PETITIONERS)

## చలివేంద్రాలు ఏర్పాటు అభినందనీయం : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సేవలో నిమగ్నమైన కాంగ్రెస్ నాయకులు వేసవిలో బాట సారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలను ఏర్పాటు చేయ డం అభినందనీయమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు అన్నారు. గురువారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ పేట్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాసచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంత రావు మాట్లాడుతూ...వేసవి కాలంలో పాదచారులు, వాహన దారులు ఎండబారిన పడకుండా, చలివేంద్రాలు ఏర్పాటు చేసి, వారికి చల్లటి మంచినీరు,చల్లని మజ్జిగ, అంబలి వంటివి అంది స్తే అవి వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. వేసవి కాలంలో చలివేంద్రాలను విరివిగా ఏర్పాటు చేయాలని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# దేవరుప్పల విజయ్ కుమార్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

## సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో దేవరుప్పల విజయ్ కుమార్ పుట్టినరోజును మిత్రులందరికీ కలిసి తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరికీ కలిసి విజయ్ కుమార్ ను శాలువాతో సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అలైబాలై తీసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు . అనంతరం దేవరుప్పల విజయ్ కుమార్ తన పుట్టినరోజును గుర్తుపెట్టుకుని కుటుంబ సభ్యుల మధ్య జరిపినందుకు ఆనందం వ్యక్తం చేశారు అదేవిధంగా తన మనవడు నితీష్ కుమార్ చే దేవర సినిమా పాటకు మంచి డ్యాన్స్ కార్యక్రమం నడిచింది అది కనుల విందుగా అనిపించిందని వచ్చిన మిత్రులందరు ఆనందం వ్యక్తం చేశారని తన పుట్టినరోజుకు వచ్చినటువంటి మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమానికి పద్మ పాండురంగం దేవరుప్పల ఆంజనేయులు దేవరుప్పల విజయ్ కుమార్ దేవరుప్పల బాలకృష్ణ పూజారి సోమయ్య గౌడ్ మల్లేష్ గౌడ్ హంశారామ్ ఆర్టీసీ రాములు మనోజ్ భాయ్ గడిమీది సత్యనారాయణ తండు అంజయ్య గంగాధర్ దేవేందర్ తదితరులు హాజరయ్యారు.

## శ్రీశ్రీ వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ, గండిమైసమ్మ గణేష్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో సర్వదేవత మూల మంత్ర జపం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించబోయే శ్రీ గణపతి, శ్రీ సుబ్రమణ్య స్వామి, నాగదేవత, నవగ్రహాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీ వీరాంజనేయుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, రాము గౌడ్, మల్లేష్ యాదవ్, గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, పులేందర్ రెడ్డి, సుజిత్, మధుకర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంతోష్‌నగర్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించిన సంజయ్, గజ్వేల్ శంకర్

జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని సంతోష్‌నగర్‌లో విఘ్న వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్వేల్ శంకర్ లతో కలిసి అసోసియేషన్ అధ్యక్షులు సంజయ్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...వేసవిలో దాహంతో అల్లాడే ప్రజలు, పాదచారులకు మంచినీరు అందించడం కోసమే చలివేద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి నిటిబొట్టు ఎంతో విలువైనదని, నీటిని వృథా చేయవద్దని సూచించారు. అన్ని కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటుకు యువకులు ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అకౌంటేట్ రాము, శివ, గజ్వేల్ శంకర్, రాజిరెడ్డి, నారయణరెడ్డి, మహేందర్‌రెడ్డి, భిక్షపతి, పోచయ్య, సత్యనారయణ, సుదర్శన్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



### నారాయణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించే వికలాంగులకు అందజేసే కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమంకు ఆహ్వానం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చంపాపేట్‌లోని మినర్వా గార్డెన్‌లో నారాయణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదిన దివ్యాంగులకు అందజేసే అవయవాల కొలతల ప్రధానం శిబిరం కార్యక్రమంలో పాల్గొనాలంటూ ఏమ్మెల్యేలు జి. వివేక్, బి. రాకేష్‌రెడ్డి,మాజీ ఏమ్మెల్యే ఏన్.లక్ష్మినారాయణ్,మాజీ ఏమ్మెల్సీ రాంచదర్‌రావు,బి.జె.పి. నేత విజేంద్ర రెడ్డి,సంఘు సేవకుడు నరేంద్ర గోయలఅరుణ్ గుప్తా, మంత్రి పవన్,మాజీ అధ్యక్షులు హరిప్రసాద మాయ్‌ఛిలను,జస్‌మత్ పటేల్,రిధేష్ జాగిర్ధార్,ఆర్.కె.జైన్,ముఖేష్ చౌహాన్‌లు మర్యాద పూర్వకంగా కల్సి బోకే అందజేసి,వారికి ఘనంగా సత్కరించి, ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ కాలనీ కి చెందిన సునీల్ కుమార్ కు ఎమ్మెల్యే గాంధీ వివేకానంద నగర్ లోని తన కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 50 వేలు విలువ గల చెక్కును సునీల్ కుమార్ కుటుంబ సభ్యులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.ఆదేవిందంగా హాఫీజ్ పెట్ డివిజన్ కు చెందిన ఈరవల్లి పేరుమరావుకు రూ.30 వేలు విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడు తూ సీఎంఆర్ఎఫ్ పథకం వల్ల ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి ,నాయినేనీ చంద్రకాంత్ రావు,పాతురి వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వాల పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ తెలి పారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీ పూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ.3,39,000 సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 15 చెక్కులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయో గపడు తుందని తెలిపారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, భారత్ కుమార్, సీనియర్ నాయ కులు ఉట్ల శ్రీహరి, గణేష్, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీకి ఘన నివాళి



హయత్ నగర్, మేజర్ న్యూస్: చత్రపతి శివాజీ మహారాజ్ 345వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. గురువారం మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్లోని శివాజీ చౌరస్తా, కొప్పుల నార్సన్న రోడ్డులో శివం హిల్స్ కాలనీ,శ్రీ దుర్గా నగర్ కాలనీ, విష్ణు నగర్ కాలనీ, (వీరన్న గుట్ట)శిరిడి సాయి నగర్ కాలనీ, పవనగిరి కాలనీ, ప్రగతి నగర్ కాలనీ, విజయ నగర్, స్వాతి రెసిడెన్సీ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, వివిధ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా శివాజీ మహారాజ్ గారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు .శ్యామ్ సుందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, కడారి యాదగిరి యాదవ్, కోటయ్య, కృష్ణ రెడ్డి, సోమనాథ్, .శ్యామ్ సుందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, సాయి రామ్ గౌడ్, జయ తేజ,సంపత్ గౌడ్, వెంకట్ రెడ్డి, సతి రెడ్డి, నరేష్, రత్నాకర్ రెడ్డి,రఘురాం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రామలింగ రెడ్డి, వివిధ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు......

# హామీలు నెరవేర్చితేనే పోరాటాలు ఆపుతాం

## ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం ఆగబోదని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ వెల్లడించారు. రెండవ ఏఎన్ఎం లకు ఏఐటియుసి ఆధ్వర్యంలో చేసిన పలు సమ్మె సమయంలో వయసు రీత్యా పరీక్షకు అర్హత లేని వారిని 100% గ్రాస్ శాలరీ తోపాటు 7 నెలల పిఆర్సి వేతన బకాయిలు, 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, 10 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్, సబ్ సెంటర్ అద్దెపకాయలు, ఏవిడి వ్యాక్సిన్ బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. ఫిబ్రవరి 17వ తారీఖు నాడు జరిగిన చర్చల్లో భాగంగా మార్చి 31వ తేదీ లోపు ఏడు నెలల పిఆర్సి ఏరియల్స్ చెల్లిస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. 2020లో పిఆర్సి ప్రకటన చేస్తే 11 జూన్ 2021న పి ఆర్ సి అమల్లోకి వచ్చింది అన్నారు. పిఆర్సి అమల్లోకి వచ్చిన ఏడు నెలల తర్వాత జీతాలు పెరిగాయని ఆయన గుర్తు చేశారు. ఆ తర్వాత ఏఐటియుసి ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలలో పిఆర్సి బకాయిలను చెల్లిస్తామని చాలాసార్లు హామీ ఇచ్చి నెరవేర్చ లేదన్నారు. వీరితో పాటే పని చేస్తున్న ఈసీ ఏఎన్ఎం లకు 2023 వ సంవత్సరంలోనే పిఆర్సి బకాయిలు చెల్లించారని, కానీ రెండవ ఏఎన్ఎం లకు ఇంతవరకు చెల్లించకపోవడం శోచనీయమన్నారు. ఎమ్మెస్సార్బి వారు విడుదల చేసిన నోటిఫికేషన్ 2/2023 పరీక్ష ఫలితాలను కూడా వెంటనే విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వంలో 2018 వ సంవత్సరంలో వెలువడిన నోటిఫికేషన్ కు 2019వ సంవత్సరంలో పరీక్షలు నిర్వహించగా 2023వ సంవత్సరములో ఫలితాలు వెల్లడించారని ఈ నోటిఫికేషన్ కూడా ఆ విధంగా చేస్తే ఒప్పుకునేది లేదన్నారు. ఏఐటీయూసీ పోరాట ఫలితంగా 52 సంవత్సరాలు దాటిన వారికి కూడా పరీక్ష రాయటానికి అర్హత వచ్చిందని ఇప్పుడు ఫలితాలు వెలువడితే ఐదు ,ఆరు సంవత్సరాలు పాటు వారు రెగ్యులర్ ఏఎన్ఎంలుగా విధులు నిర్వర్తించే అవకాశం ఉందన్నారు. కానీ ఫలితాలు వెలిగించడానికి ఆలస్యం అయితే తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. కావున అధికారులు సత్వరమే స్పందించి పరీక్ష ఫలితాలను కూడా విడుదల చేయాలన్నారు. ఏఐటీయూసీ హామీలు నెరవేర్చేంతవరకు వారి తరపున పోరాటం చేస్తుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. శాంతియుతంగా చేసే ధర్నాకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారని యువత జిల్లాలలో ముఖ్యంగా ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలలో దాదాపు 200 మందిని ముందస్తు అరెస్టులు చేయడం సహించలేని విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు, సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జక్కుల పద్మ, బోయిని శ్యామల, రాష్ట్ర కార్యదర్శులు తన్వీర్ సుల్తానా, పి జయమ్మ, ఎస్ సంధ్యారాణి, ఉపాధ్యక్షులు కే. పద్మ, కృష్ణవేణి, పార్వతి, భారతి, కోశాధికారి రాజేశ్వరి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదాలక్ష్మి, సరస్వతి, రాణి, బాలనాగమ్మ, గిరిజా రెడ్డి, ఆభేద, సునీత, వినోద, సల్వాది నిర్మల, వనజ, శ్రీలక్ష్మి, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## దోమలు, రోడ్లు, డిసిల్టింగ్ సమస్యలు పరిష్కరించాలి : కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని వివిధ కాలనీలలో నెలకున్న దోమలు, రోడ్లు, డిసిల్టింగ్ సమస్యలను పరి ష్కరించాలని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. గురువారం ఆమె వివిధ కాలనీల ప్రజలతో కలిసి మల్కా జిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జి.రాజుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బండచెరువు పరిసర కాలనీలలో దోమల బెడద తీవ్రంగా ఉందని ఫాగింగ్ చేయించాలని కోరారు. చెరు వుకు, నాలాలకి దగ్గరగా ఇళ్ళు ఉండడంతో పలు కాలనీలలో దోమల బెడద తీవ్రంగా ఉందన్నారు. సాయంత్రం 6 గంటలయితే బయట నిలబడలేని పరిస్థితి నెలకొందన్నా రు. దోమల బెడద తీవ్రంగా ఉన్న కాలనీలలో కొత్త పద్ధతి (పైలట్) లో వీటి నివారణకు ఫాగింగ్ చేయించాలని కోరారు. అదే విధంగా హనుమాన్ నగర్, ఎస్ పీ నగర్, ప్రశాంత్ నగర్ కాలనీలలో నాలాలు, ఆర్ సీసీ పైపులు డిసిల్టింగ్ చేయించాలని సూచించారు. ఇటీ వల కురిసిన వర్షాలకి ఇళ్ళలోకి మురుగు నీరు వచ్చిందని తెలిపారు. మౌలాలి పరిధి లోని పీబీ కాలనీ , స్విమ్మింగ్ పూల్ రోడ్డు, ఎంజే కాలనీ వీధి నెంబర్ 1, గాంధీ నగర్, సంతోషిమా నగర్ రోడ్ నెంబర్ 7, గణేష్ నగర్ లలో చిన్న చిన్న ప్యాచ్ లున్న 100 మీటర్ల లోపు రోడ్లను సీసీ రోడ్లుగా మార్చా లని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ కోరారు.

# పద్మ పాండురంగంకు ఘనంగా జన్మదిన వేడుకలు

## సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో పద్మ పాండురంగం పుట్టినరోజును మిత్రులందరికీ కలిసి తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు కలిసి విజయ్ కుమార్ ను శాలువాతో సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అలైబాలై తీసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు . అనంతరం దేవరుప్పుల విజయ్ కుమార్ తన పుట్టినరోజును గుర్తుపెట్టుకుని కుటుంబ సభ్యుల మధ్య జరిపినందుకు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పద్మ పాండురంగం తన పుట్టినరోజును ఘనంగా నిర్వహించిన మిత్రులకు పేరుపేరునా మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవరుప్పుల ఆంజనేయులు, దేవరుప్పుల విజయ్ కుమార్ దేవరుప్పుల బాలకృష్ణ పూజారి సోమయ్య గౌడ్ మల్లేష్ గౌడ్ అంశరాం ఆర్టీసీ రాములు మనోజ్ భాయ్ గడిమీది సత్యనారాయణ తండు అంజయ్య గంగాధర్ దేవేందర్ తదితరులు హాజరయ్యారు

## సాయుధ పోరాట స్ఫూర్తి దొడ్డి కొమరయ్య.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ సాయుధ పోరాటం రావడానికి భూమి, భుక్తి, విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వం అని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా బోయినపల్లిలోని హస్మత్ పెట్ చెరువు వద్ద ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కార్పొరేటర్ ముద్దమ్ నరసింహ యాదవ్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చుకున్నందుకు, ఆత్మగౌరవ పథకాను ఎగరవేసేందుకు ప్రాణాలను పణంగా పెట్టినా యోధుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరులో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమన్నారు.

### ఐఎన్ టిఎస్ ఓ రెండవ దశ ఫలితాల్లో

## బర్కత్‌పుర శ్రీచైతన్య విజయభేరి



హైదరాబాద్, మేజర్ న్యూస్:స్థానిక బర్కత్ పుర శ్రీచైతన్య టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థులు ఐఎన్ టి ఎస్ఓ రెండవ దశ ఫలితాల్లో విశేషంగా రాణించి విజయ కేతనం ఎగురవేశారు తమ పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలతో పాటు మెరిట్ సర్టిఫికెట్లు సాధించడం ముదావహమని ఇది వారి విశేష ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తుంది అని ముమ్ముందు వారు మరిన్ని ప్రతిభా పరీక్షల్లో విజయం సాధించడం ఖాయమని ప్రిన్సిపాల్ శ్రీమతి ధనలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వారిని బంగారు పతకాలను సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. వీరిని శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు శ్రీమతి సీమ శ్రీ నాగేంద్రలు ఏజీఎం నూర్ మహామ్మద్ అలీ కో ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్ డీన్ శ్రీనివాస్ సి/ఎం ఇన్చార్జి గాయత్రిలు అభినందించారు.

## ఏకపక్ష వక్ఫ్ బోర్డు అధికారాలను తొలగించాలి : పాతూరు సుధాజేర్ రెడ్డి



హైదరాబాద్/ మేజర్ న్యూస్ : అనేక సంవత్సరాలుగా రెవెన్యూ చట్ట ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి హిందువులతో పాటు ముస్లిం క్రిస్టియన్ సొంత ఆస్తులు దేవాలయాలు, ప్రభుత్వ భూములను సైతం వక్ఫ్ బోర్డు తమకు చెందినవే అని, గేజిట్ పాస్ చేసుకున్న సందర్భాలు కోకొల్లలుగా అనేకం ఉన్నాయని. బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, పాతూరి సుధాకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణలో రెవెన్యూ చట్టాల ప్రకారం ప్రజల, ప్రభుత్వ, దేవాలయాల సొంత ఆస్తులను వక్ఫ్బ బోర్డు తమ వే అని గెజిట్ పాస్ చేసుకున్నాయని పాతూరువెల్లడించారు. ఈ చట్టాల వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఓసి, ముస్లిం, క్రిస్టియన్ల సొంత ఆస్తులు ముస్లిం ఫ్ఫ బోర్డ్ పరమయ్యాయని. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్స్ బోర్డు సవరణ చట్టాలా ద్వారా బాధితులు, న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశలు ఉందన్నారు. వక్స్ బోర్డ్ పారదర్శకత కొరకు అనేక సవరణలు కేంద్ర ప్రభుత్వం చేయడం జరిగిందని.దీని ద్వారా, ముస్లిం వక్స్ బోర్డ్ వల్ల పేద మధ్య తరగతి ముస్లిం ప్రజలకు కూడా విద్యా వైద్య సదుపాయాలు కలిగే అవకాశం ఉంది. రెవెన్యూ చట్టాల ప్రకారం సరైన ఆధారాలు లేకుండా ఇకముందు వక్స్ బోర్డ్ ఏ భూములను తమవి అని గెజిటు పాస్ చేసుకుని అవకాశం ఉండదన్నారు.. గతంలో ఏవైనా పొరపాటు ఉంటే సంబంధిత జిల్లా కలెక్టర్ న్యాయస్థానాలు సమీక్షించే అవకాశం ఈ చట్టాల సవరణ వల్ల ఉందని, పాతూరి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

# దేశ విచ్ఛిన్నమే నరేంద్రమోదీ ప్రధాన అజెండా

## మోడీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా దేశ పౌరులంతా ఐక్యంగా ఉద్యమించాలి-కల్లూరు ధర్మేంద్ర




కాప్రా :మేజర్ న్యూస్: భారతదేశంలో ప్రజల మధ్య విబేధాలు సృూఎష్టించి,విచ్ఛిన్నం ద్వారా రాజ్య పాలన చేయాలని,భారతదేశంలో నివసించాలంటే ఆర్ఎస్ఎస్ అనుమతి అవసరం అనేలా నీచ రాజకీయాలకు ఆజ్యం పోస్తున్న మోడీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా దేశ పౌరులంతా సంఘటితంగా ఉద్యమించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర పిలువుని చ్చారు.గురువారం ఢిల్లీ లోని ఏఐటీయూసీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్రమోదీ అధికారంలోకి వస్తే ప్రతి ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని బీజేపీ ఎన్నికల ముసాయిదాలో ప్రకటిం చారని,మోదీ మూడో సారి అధికారంలోకి వచ్చినా ఇప్పటికి అహమీలు అమలు కాలేదని,తాను చెప్పిన ఏటా 2 కోట్ల ప్రకారం ఇప్పటికి 12సంవత్సరాల కాలంలో 24కోట్ల ఉద్యోగాలు భర్తీ కావాలని,మోడీ మాటలన్నీ నీటి మూటలేనని ఎద్దేవా చేశారు.ఈ నేపథ్యంలో మోడీ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని బలవంతంగా దేశంలో మత ఉన్మాదం అనే కాషాయ విష బీజాలను విద్యార్థుల,యువత మెదలల్లో చొప్పించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఇవి సమాజానికి హానికరమని, దేశ ప్రజలు చరిత్ర ను అధ్యయనం చేయాలని అన్నారు.మోదీ అనేకసార్లు తనలా యువత తయారుకావాలని అంటున్నారు,కానీ మోదీలా మారాలంటే దేశ సమైక్యతను దెబ్బతీసే విధానాలను అనుసరించి మత ఉన్మాద రాజకీయాలను ప్రోత్సహించడమేనని, ఈ విధానాలను దేశ యువత అంగీకరించడానికి సిద్ధంగా లేరని వారు ఉద్ఘాటించారు. అందుకే ఏఐవైఎఫ్ యువతను మంచి సమాజం వైవు సన్నద్ధం చేయడానికి కృూఎషి చేస్తున్నదని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజాస్వామ్యయుతంగా అమలు కొరకు పోరాటాలను ఉధృూఎతం చేస్తుందన్నారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లక్కంటి శ్రీకాంత్ లు తెలంగాణ రాష్ట్రం నుండి పలువురు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య సినిమా చరిత్ర సృష్టిస్తుంది

## దొడ్డి కొమరయ్య సినిమా వాల్ పోస్టర్ ఆవిష్కరణ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దొడ్డి కొమురయ్య 98వ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ లోని రవీందభ్రారతిలో దొడ్డి కొమరయ్య సినిమా వాల్ పోస్టర్ ను ప్రొఫెసర్ కంచి ఐలయ్య, దొడ్డి కొమరయ్య మనవడు దొడ్డి చంద్రంలు కలిసి సంయుక్తంగా ఆవిష్కరించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కంచె ఐలయ్య మాట్లాడుతూ... దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను సినిమాగా రూపొందించి ఆయన గురించి ప్రపంచానికి తెలియజేయడం ఎంతో సంతోషకరం అని అన్నారు. దొడ్డి చంద్రం మాట్లాడుతూ... భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాగ్ర విముక్తి కోసం తన కుటుంబం నుంచి ముగ్గురు ప్రాణాలు అర్పించారని అందులో మొదటి వ్యక్తి దొడ్డి కొమరయ్య అని తెలిపారు. దొడ్డి కొమురయ్య చిత్ర దర్శకులు ఎం సేనాపతి మాట్లాడుతూ.. ఏ ప్రజల కోసమైతే దొడ్డి కొమురయ్య తన ప్రాణాల్ని ఇచ్చాడో అదే ప్రజల్ని సహనిర్మాతలు చేస్తూ తెలంగాణలో ఉన్న దాదావుగా 243 కులాలని ఏకం చేస్తూ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామని అన్నారు. ప్రపంచ సినీ చరిత్రలో దొడ్డి కొమురయ్య సినిమా ఒక చరిత్ర సృూఎష్టించబోతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర యువత అధ్యక్షులు తూముల అరుణ్ కుమార్, కేవైసీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గొరిగి నరసింహ, హైదరాబాద్ జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ చైర్మన్ జంపుల భగవాన్ దాస్ , కో చైర్మన్ కొన్నే సంపత్, కన్వీనర్ జగ్రిపోతుల కృూఎష్ణ, కో కన్వీనర్ జైహింద్, ఖమ్మం జిల్లా చైర్మన్ అబ్దుల్ రెహమాన్, గౌరవ సలహాదారులు దేవరపల్లి రాజకుమారి, కో చైర్మన్ మామిడాల ఝాన్సీ, కైతోజు వెంకటేశ్వర్లు, కన్వీనర్ దామర్ల జయ, కోకన్వీనర్ పొన్నంపల్లి సలోని, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎలమందల జగదీష్, భూక్య బాలాజీ , దేశ బోయిన రాము, మందాడి సామ్రాజ్యం, అల్లాడి రాము, ఆంగోతు యామిని, సిద్ధిని నందిని, మామిడి సుమలత, లీలావతి, చౌదర్పల్లి పర్వతాలు, హైదరాబాద్ జిల్లా సహనిర్మాతలు మరియు కురుమ సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# దొడ్డి కొమరయ్య చిత్రానికి సన్నాహాలు : దర్శకుడు సేనాపతి వెల్లడి!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్యపై సినిమా నిర్మిస్తున్నట్లు దొడ్డికొమరయ్య చిత్ర దర్శకుడు యం.సేనాపతి పేర్కొన్నారు. రవీంద్ర భారతిలో ఈమేరకు కురుమ నేతలతో పోస్టర్ను విడుదల చేసారు. తెలంగాణ వీరుల చరిత్రలు బయటికి రావాలని సినిమాలుగా రావాలని ఆయన కోరారు. తెలుగు చిత్రపరిశ్రమలో తెలంగాణప్రతిభావంతులు నిండిపోవాలని కోరారు. ముందు తరాలకు తెలంగాణప్రాంత స్వాతంత్ర్యపోరాట యోధులను,తెలంగాణసాయుధ పోరాట యోధులను తెలిపేందుకు, దేశవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ చిత్ర నిర్మాణం దొహదపడుతుందన్నారు. తెలంగాణవ్యాప్తంగా ప్రజల దాతల సహకారంతో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సంకల్పించిన్నట్లు ఆయన తెలిపారు.

# కమలాకర ఉగాది 'రత్న' పురస్కారాలు ప్రదానం

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః శ్రీకమలాకర ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పలు రంగాలకు చెందిన ప్రతిభావంతులకు ఉగాది పురస్కారాలను ప్రదానం చేసారు. శ్రీకృష్ణదేవరాయ భాషా నిలయంలో ఈ వేడుక జరిగింది. శైలజామిత్ర సాహిత్యం, కందేపు రాజశేఖర్ సమాజసేవ, చింతలపాటి మూర్తి సంగీతం, డా.నిర్మలావిశ్వేశ్వరయ్య నాట్యం, భరతీ రంగరాజన్ ఆధ్యాత్మికం, భారతీకృష్ణ కవయిత్రి లకు రత్న పురస్కారాలను ప్రదానం చేసారు. ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్నేత డా.ఎస్ వేణుగోపాలాచారి హాజరై పురస్కార గ్రహీతలను అభినందించారు.



# అజారుద్దీన్‌కు ఈద్ ముబారక్



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్.. రంజాన్ పండుగ సంబురాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అజారుద్దీన్ నివాసంలో ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి, సికింద్రాబాద్ డీసీసీ మైనార్టీ విభాగం చైర్మెన్ మోసిన్ ఖురేషి , సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎర్రకృష్ణ కుమార్, మైనార్టీ విభాగం వైస్ చైర్మెన్, యండీ. సర్దార్ తదితరులు అజారుద్దీన్‌తో పాటు తన కుమారుడు అసద్‌లకు పుష్పగుచ్ఛం అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# పురస్కారాలు ప్రదానం



ముషీరాబాద్, మేజర్న్యూస్ ఃశ్రీమానస ఆర్ట్ థియేటర్స్ ,త్యాగరాయగానసభ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా రాష్ట్ర స్థాయి ఉగాది ప్రతిభాపురస్కారాల ప్రదానోత్సవం త్యాగరాయగానసభలో ఘనంగా జరిగింది.ప్రముఖ కవి ,కీర్తిపురస్కార గ్రహీత వీపీ చందన్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ అధ్యక్షులు బండారుపల్లి రామచంద్రరావు, అతిథులుగా పాల్గొన్నారు.శ్రీవిశ్వావసు ఉగాది-పురస్కార గ్రహీతలు వీరే-ఎన్ఆర్ఎస్ ఎల్ఎన్‌మూర్తి(హనుమాన్ ప్రాపర్టీస్ ,ఛైర్మన్), డా.కే.సాంబమూర్తి(న్యాయవాది, రచయిత), బల్‌వీర్(శిల్పి), శ్రీలక్ష్మి.వై.(రచయిత్రి,యాంకర్), రాజేంద్రకుమార్ పొన్న(చిత్రకారుడు), నవకాంత్ కరిడె( తెలుగు కాలిగ్రాఫ్ ఆర్టిస్టు), డా.ఐశ్వర్య పాతపాటి(మిస్ వరల్డ్), డా.చీదె ళ్ళ సీతాలక్ష్మి(విద్యావేత్త, కవయిత్రి), డా.మేడిశెట్టి వెంకటేశ్వర్లు (సామాజికవేత్త,రచయిత), జీయస్ఆర్ (కార్టూనిస్టు, గాయకుడు)- పురస్కారాలను అందుకున్నారు. వీరిని సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరించి వారి ప్రతిభను కీర్తించారు. సంస్థ ఉపాధ్యక్షులు డా.లలిత వాణి, కార్యదర్శి, కీర్తిపురస్కార గ్రహీత, రఘుశ్రీ(జాతీయ కవి)- ఈ వేడుకను నిర్వహించారు.



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్భంగా గురువారం మల్లాపూర్ లో ఆయన విగ్రహానికి పులా మాల వేసి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు, జెర్రిపోతుల ప్రభుదాస్, పొన్నాల దేవేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకుడు సాయిజెన్ శేఖర్ తదితరులు

# ప్రపంచ వాణిజ్యానికి 'హరప్పా నాగరికత' పునాది

**- ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్టు డాక్టర్ స్మితా ఎస్ కుమార్**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రపంచ వాణిజ్యానికి 'హరప్పా నాగరికత' పునాది వేసిందని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్టు డాక్టర్ స్మితా ఎస్ కుమార్ తెలిపారు. మహీంద్రా యూనివర్సిటీ హరప్పా నాగరికత (ఇండస్ వ్యాలీ సివిలైజేషన్ - ఐవీసీ) కనుగొని వందేళ్ల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా డాక్టర్ స్మితా ఎస్ కుమార్ మాట్లాడుతూ ఈ నాగరికత ఆర్థిక, సాంస్కృతిక, భాషా, సాంకేతిక రంగాల్లో దీర్ఘకాల ప్రభావాన్ని కలిగి ఉందన్నారు. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేడూరి మాట్లాడుతూ ఇండస్ లోయ నాగరికతపై మేధో సంపత్తిని పెంపొందించేందుకు విభిన్న రంగాల నిపుణులను ఒకేచోట చేర్చామన్నారు. అంతరశాఖల పరిశోధనకు మహీంద్రా యూనివర్సిటీ కట్టుబడి ఉందన్నారు. అందుకు ఈ సింపోజియం ఒక ఉదాహరణ అన్నారు. ఈ ప్రాజెక్ట్ మరింత ముందుకు సాగేందుకు ఇది మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. భారతీయ చరిత్రకు మూలస్థంభంగా నిలిచిన ఈ నాగరికతను గుర్తు చేసుకుంటూ.. ప్రఖ్యాత నిపుణులు, పండితులు దీని చారిత్రక, పురావస్తు, భాషా ప్రాధాన్యతపై చర్చించారు. ఈ సింపోజియం మహీంద్రా యూనివర్సిటీ పరిశోధనా బృందం చేపట్టిన అంతరశాఖల పరిశోధనా ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్వహించారు. హరప్పా లిపిని డీకోడ్ చేయడానికి ప్రయత్నిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో మీడియా %ు% కమ్యూనికేషన్, హ్యూమానిటీస్ %ు% సోషల్ సైన్సెస్, భాషాశాస్త్రం, కాగ్నిటివ్ సైన్సెస్, కృత్రిమ మేధస్సు, చరిత్ర వంటి విభాగాలకు చెందిన పరిశోధకులు పాల్గొంటున్నారు. హైదరాబాదు విశ్వవిద్యాలయం గౌరవ ప్రొఫెసర్, పురావస్తు శాస్త్రవేత్త ప్రొఫెసర్ కేపీ రావు, హైదరాబాదు విశ్వవిద్యాలయం చరిత్ర విభాగాధిపతి ప్రొఫెసర్ సుచంద్రా ఘోష్, ఐఐఐటీ హైదరాబాదు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాధికా ప్రసంగించారు. ఈ పరిశోధన బృందంలో డాక్టర్ రాహుల్ దాస్ (అసోసియేట్ ప్రొఫెసర్, జర్నలిజం, డిజిటల్ మీడియా %ు% కమ్యూనికేషన్ స్కూల్), డాక్టర్ శ్రీదేవి పొల్పక్కరా (అసిస్టెంట్ ప్రొఫెసర్, లింగ్విస్టిక్స్, ఎకోల్ సెంట్రాలే ఇంజినీరింగ్ స్కూల్), డాక్టర్ పరోమితా దాస్ గుప్తా (అసిస్టెంట్ ప్రొఫెసర్, చరిత్ర, లా స్కూల్), డాక్టర్ సుందర్ బుక్యా (అసిస్టెంట్ ప్రొఫెసర్, కాగ్నిటివ్ సైన్స్, ఎకోల్ సెంట్రాలే ఇంజినీరింగ్ స్కూల్), డాక్టర్ నిధి గోయల్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, ఏఐ, ఎకోల్ సెంట్రాలే ఇంజినీరింగ్ స్కూల్) వంటి నిపుణులు భిన్న రంగాల పరిజ్ఞానాన్ని కలిపి ప్రాజెక్ట్‌కు మౌలిక ఆధారాన్ని అందిస్తున్నారు.

# నిత్య పోరాట యోధుడు ఆర్ కృష్ణయ్యకు మహాత్మా జ్యోతిరావు పూలే ఎక్సలెన్సి అవార్డు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీ దళపతి, విప్లవ నేత ,నిత్య పోరాట యోధుడు, మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు ఆర్ కృష్ణయ్యకు ఈ ఏడాది మాత్మ గాంధీ జ్యోతిరావు పూలే ఎక్సెన్సీ అవార్డు - 20 25 ను ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మరియు ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ మహమ్మద్ అక్తర్ అలీ పత్రిక ప్రకటనలో తెలిపారు. గురువారం రాష్ట్ర శాఖ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక్కరికి ఇచ్చే అవార్డును ఆర్ కృష్ణయ్యకు ఎంపిక చేశామన్నారు. ఈనెల 11న ఉదయం 11 గంటల 30 నిమిషాలకు విద్యానగర్లోని తన నివాసం బీసీ భవన్ లో సమావేశం హాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని ఆర్ కృష్ణయ్యకు శాలువా, పూలమాల, మెమొంటో, సన్మాన పత్రంతో ఘనంగా సన్మానిస్తున్నట్టు తెలిపారు. ఆయన ఉస్మానియా యూనివర్సిటీ లో ఎల్ఎల్ఎం మొదటి ర్యాంక్, 1982 లో ఎంఏ యూనివర్సిటీ మెరిట్ రెండో ర్యాంకు 1984లో 1982 ఉస్మానియా యూనివర్సిటీ పీజీ లా కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షులుగా 95% ఓట్లు సాధించారు, 1973 -75 హాస్టల్ విద్యార్థి సంఘం అధ్యక్షులుగా, 1978లో రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ఏర్పాటు చేసి, 1987లో బీసీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేశారు. 1990లో మండల్ కమిషన్ ఉద్యమానికి రాష్ట్ర అధ్యక్షులుగా, 1972 నుంచి విద్యార్థి సంఘం నాయకుడుగా ఎన్నో ప్రశంసలు అందుకున్నారు. 1980లో రాష్ట్రంలో ప్రవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో స్థాపించినప్పుడు బీసీలకు 25% అప్పటి ముఖ్య మంత్రి డాక్టర్ చిన్నారెడ్డి తో చర్చలు జరిపి విజయం సాధించారు. ఇ బీసీలకు స్కాలర్షిప్ పెట్టాలని ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో బ్రాహ్మణ, వైశ్య,రెడ్డి,వెల్మామా, కమ్మ కాపు తదితర కులాల్లో అప్పటి ముఖ్యమంత్రి టి అంజయ్య తో చర్చలు జరిపి ఈబి సీలకు స్కాలర్షిప్లు పెట్టాలని ఒత్తిడి చేసి విజయం సాధించారు. ప్రతి సమస్య పరిష్కారానికి ధర్నాలు, ప్రదర్శనలు,రాస్తారోకోలు గెరావులు ఆఫీసుల ముట్టడి, అసెంబ్లీ ముట్టడి లాంటి ఆందోళన ఉద్యమాలు 50 సంవత్సరాలుగా నిరంతరం బీసీ సంక్షేమ అభివృద్ధికై ఎనలేని కృషి చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియమాకాల్లో 27% రిజర్వేషన్లు అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తో చర్చించి విజయం సాధించారు ఏ పార్టీ కూడా ఆయనను నాయకుడిగా తయారు చేయలేదు. ఆయన కృషితో రాత్రింబవళ్లు నిజాయితీగా సేవ చేయడంలో ఉద్యమాలకు న్యాయకత్వం వహించడంలో ప్రజలే ఆయనకు నాయకుడిగా గుర్తించారు.

# అభివృద్ధి పేరుతో ప్రభుత్వమే దోచుకోవడం సబబు కాదు

## సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు



హైదరాబాద్,మేజర్ న్యూస్: హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ కి చెందిన 400 ఎకరాలలో భూముల్లో ఉన్న ఆహ్లాదకరం కలిగించే అటవీ ప్రాంతాన్ని ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వ కంగా, అభివృద్ధి పేరుతో, అక్కడి చెట్లను నరికి వెయదాన్ని ఓసీ సంక్షేమ సంఘం తప్పు పడుతోందని పొలాడి రామారావు అన్నారు. యూని వర్సిటీలో జరుగురున్న అధికారిక ఆక్ర మనల, యత్నాన్ని పాలకులు వెంటనే విరమించుకోవాలని, రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. అభివృద్ధి కోసం అడవులను నరకొద్దని, వృక్ష సంపద నాశనమైతే భవిష్యత్ తరాలకు జీవనం ప్రమాదంలో పడుతుందని, సెంట్రల్ యూనివర్సిటీ భూములలోని చెట్లను నరకవద్దని, వృక్ష సంపద కాపాడాలనే న్యాయమైన డిమాండ్ తో ప్రజాస్వామికంగా విద్యార్థులు ఆందోళన చేస్తుంటే అరెస్టులు చేయడం సరికాదని , అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేసి ప్రభుత్వం హుందాగా వ్యవహరించాలని పోలాడి రామారావు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములను, విశ్వవిద్యాలయాల భూములను పరిరక్షిం చాల్సిన ప్రభుత్వమే వాటిని తెగనమ్మాలని చూడటం చూస్తే కంచే చేను మేసిన చందంగా ఉందని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. వృక్ష సంపద నాషనమైతే భవిష్యత్ తరాల మనుగడకే ప్రమాదమని, అభివృద్ధి పేరుతో ఊహించని స్థాయిలో వృక్షాలను నరికి వేయడం హేయమైన చర్య అని, అర్థవంతమైన అభివృద్ధి చేయాలంటే ప్రకృతిని రక్షించడం తప్పని సరన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి భవిష్యత్ విద్యార్థుల ప్రయోజనాలకు, యూనివర్సిటీ లో పరిశోధనల అభివృద్ధికి, నాణ్యమైన ప్రయోగశాలల నిర్మాణానికి ఉపయోగ పడే భూములను వేలం వేసే పద్ధతులను విడనాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవరాశులను నాశనం చేసే కుట్రలను తిప్పికొట్టాలని. ప్రభుత్వ దమన కాండనపై ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని గురువారం మీడియా ద్వారా పోలాడి రామారావు పిలుపునిచ్చారు.

### శ్రీరామనవమి సందర్భంగా కూకట్ పల్లి రామాలయం రోడ్డు 5 6 తేదీలలో మూసి వేయబడుతుంది : ఆలయ ఈవో ఆంజనేయులు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఈనెల ఐదు ఆరవ తేదీలలో రామాలయం రోడ్డును పూర్తిగా మూసివేస్తున్నామని కూకట్ పల్లి వాసులు, స్థానిక ప్రజలు వాహనదారులు సహకరించాలని ఆలయ ఈవో ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏటా ఎంతో వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవ వేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణం తో పాటు పరిసర ప్రాంతాలలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. రామాలయం నుండి వెళ్లే దారి నుండి కాకుండా ఇతర దారుల నుండి ఆటోవాలాలు స్థానికులు రాకపోకలు సాగించి కళ్యాణం ఉత్సవానికి సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

# ముఖ్యమంత్రి చేసిన పొరపాటును ఉప ముఖ్యమంత్రితో మాట్లాడించడం, విడ్డూరం



**ప్రొఫెసర్. డా. పబ్బతి శ్రీకృష్ణ**

హైదరాబాద్/ మేజర్ న్యూస్: విశ్వ విద్యాలయ భూములను తామే గతంలో ఇచ్చామని, భూములు బిల్లీ రావ్ అనే వ్యక్తి పేరుతపై ఉన్నాయని అబద్ధాలను ప్రచారం చేస్తున్న రేవంత్ కు మంచిది కాదని, మీరే హెచ్ సి యూ కు భూములను ఇచ్చినప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు ఎలా ట్రాన్స్ఫర్ అవుతాయని, విద్యపై అవగాహన లేని ముఖ్యమంత్రికి మించిన రియల్టర్ లేరు. అని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ ఆరోపించారు. 2008లో ఆ తరువాత అనేక సార్లు సామజిక ఉద్యమాలు జరుగుతున్నప్పుడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి వెళ్లన. అక్కడ అనేక రకాల పక్షులు, జంతువలు జింకలు, తాబేలు, వివిధ రకాల పాములు వివిధ రకాల మొక్కలు, వాగు వంకలు ఉన్నాయి. మీరు ఇచ్చింది ప్రజల భూములు అది కూడా విద్య వ్యవస్థ కు ఆ విద్య వ్యవస్థ దేశంలోనే అత్యంత పేరున్న యూనివర్సిటీ. దాన్ని మతం పేరుతో గతంలో దళిత శాస్త్ర వేత్త ను బీజేపీ చంపినప్పుడు రేవంత్ రాలేదు, అట్లనే రోహిత్ తండ్రి వడ్డెర కాబట్టి అతను దళితుడు కాదని చెప్పారు. ఇప్పుడు కూడా అదే డ్రామా ఆడుతున్నారు. ఇది జీవా వైవిధ్యం, మరో తరం విద్యార్థులు చదవకుండా పరిశోధన చేసే అవకాశం లేకుండా రేవంత్ చేస్తున్నాడు. అదేవిదంగా అక్కడి విద్యార్థులను గుంటణక్కలని తిట్టడం దుర్మార్గం. విద్యార్థుల పోరాటనికి మద్దత్తు ఇస్తున్న ప్రొఫెసర్ లు కూడా నక్కలేన అని డాక్టర్ పబ్బతి విమర్శించారు.

# రైతాంగ సాయుధ పోరాట యువకిశోరం దొడ్డి కొము రయ్య 98వ జయంతిని గురువారం



మౌలాలి భరత్ నగర్ లోని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొము రయ్య చిత్రపటానికి ఘనంగా నివాళులర్పిం చారు. ఆ సంఘం నాయకులు మాట్లాడు తూ.. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం విరోచితంగా పోరాడిన తెలం గాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమ రుడు యువకిశోరం దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. -(మల్కాజిగిరి, మేజర్ న్యూస్)

# ఓల్డ్ మల్కాజిగిరిలో కార్పొరేటర్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరిలో గురువారం కార్పొరేటర్ శ్రవణ్, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఓల్డ్ మల్కాజ్గిరి లో పాడై పోయిన బోర్ లను వారు పరిశీలించారు. త్వరితగతిన వాటిని బాగు చేయాలని కార్పొరేటర్, అధికారులను కోరారు. అదే విధంగా బస్తీ వాసులనుద్దేశించి మాట్లాడుతూ బోర్ లు పాడై పోకుండా జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. రానున్న వేసవిలో నీటి సమస్యలు పెరగను న్నాయని, నీటిని జాగ్రత్తగా వాడటం ద్వారా నే దీన్ని అధిగమించచ్చునన్నారు. అంతకు ముందు శివపురిలో తన కార్యాలయంలో కార్పొరేటర్ శ్రవణ్, వాటర్ వర్క్స్ అధికారు లతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా బోర్ వెల్ రిపేర్స్, భూగర్భ మురుగు నీటి వ్యవస్థపై సమీక్ష చేసారు. ఈ కార్యక్ర మంలో ఏ.ఈ నవీన్, పరమేష్, ధనుంజయ్, బీజేపీ అధికార ప్రతినిధి సునీల్ యాదవ్, డివిజన్ కార్యదర్శి రవి, జిల్లా కోశాధికారి ప్రభుగుప్తా, శ్రీకాంత్, సంతోష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు. నేడు జరుగుతున్న విధ్వంసాన్ని ముఖ్యంగా శేర్లింగంపల్లి హెచ్ సి యులో జరుగుతున్న విధ్వంసం ప్రజలకు వివరించాలని సూచించారు.

ముఖ్యంగా ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఇప్పటికే ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నాడు కెసిఆర్ ప్రకృతిని కాపాడుతూ హరితహారం పేరుతో చెట్లు నాటి జీవరాశులకు , భవిష్యత్ తరాలకు ప్రాణాధారమైన ఆక్సిజన్ శాతాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా.. చెరువులు, కుంటలు ప్రాజెక్టులతో జలకళతో తెలంగాణ రాష్ట్రం పరిపూర్ణంగా ఉండేదని అన్నారు.. కానీ నేడు ఆ పరిస్థితి కానరావడం లేదని ఎక్కడ చూసినా ఎండిన చెరువులు ..కుంటలు, అభివృద్ధి పేరుతో చెట్లు నరకడం వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఇవన్నీ కూడా ప్రజలకు తెలియ చెప్పాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా రాబోయే రోజుల్లో అధికారంలోకి వస్తుందని ప్రతీ కార్యకర్తను కూడా పార్టీ గుర్తుపెట్టుకుని వారి అభివృద్ధికి కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ నెల 27వ తేదీన జరుగు ప్లీనరీ కార్యక్రమాన్ని విజయం వంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం డివిజన్ %ఎబ%ఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, భద్రయ్య, గిరిబాబు, సంతోష్, గోపరాజు శ్రీనివాస్ రావు, కలిదిండి రోజా, బిఎస్ యన్ కిరణ్ యాదవ్ , శ్రీనివాస్ సయ్యద్, మారబోయిన రవి యాదవ్, శ్రీకాంత్, సాయి, మిద్దెల మల్లారెడ్డి, ఆర్కె గౌడ్, తిరుమలేష్, శ్రీనివాస్ గౌడ్, సలీం పాషా, బాబు మియా, శ్రీకాంత్, పండరి శ్రీకాంత్ , నక్క శ్రీనివాస్, కలీం, వెంకటేష్ యాదవ్, వెంకట్రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రైల్వే పరిధి లోని కాలనీలలో నెలకొన్న స్థానిక సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. గురువారం సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ల మేనేజర్లు భర్తేష్ కుమార్ జైన్ లోకే ష్ విష్ణోయ్ లను కలిసి వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ..మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని రాధా కృాష్ణ నగర్ వద్ద నూతనంగా నిర్మించిన రైల్వేస్టేషన్ కు ఆర్ కె నగర్ రైల్వే స్టేషన్ గా నామకరణం చేయాలని కోరారు. మౌలాలి డివిజన్ పరిధిలోని జెడ్ టీసీ హనుమాన్ నగర్ లో డ్రైనేజ్ నిర్మాణానికి అను మతులు ఇవ్వాలన్నారు. మౌలాలి ఐలా ఏరియాలో సివరేజి లైన్ ఏర్పాటు చేయా లని, శ్రీనగర్ కాలనీలో డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలని కోరారు. మచ్చబొల్లారం డివి జన్ పరిధిలోని వరద ముంపు ను నివారించేందుకు కొత్త బస్తి నాలా వద్ద రైల్వే టన్నెల్ విస్తరించాలని, బొల్లారం బజార్, ఆల్వాల్ రైల్వే స్టేషన్ మధ్య లోని జనప్రియ అపార్ట్ మెంట్ వద్ద ఆర్ యుబిని విస్తరించాలని, అల్వాల్ డివి జన్ పరిధిలోని మహా బోధి స్కూల్ వద్ద స్టార్మ్ వాటర్ డ్రైన్ ను ఆర్.సి.సి బాక్స్ డ్రైన్ గా మారిస్తే ప్రజలకు వరద ముంపు నుండి విముక్తి కలుగుతుం దని, వెంటనే ఈ పనులు చేపట్టాలని ఎమ్మెల్యే



రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, నాయకులు రావుల అంజయ్య, జగదీష్ గౌడ్, అమీనుద్దీన్, ఉప్రశీ, ఢిల్లీ పరమేష్, బైరు అనిల్, , శరణ్ గిరి తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరించిన డిప్యూటీ మేయర్



కాప్రా: మేజర్ న్యూస్ : గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, 25 వేల పెన్షన్స్ సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూతెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధి సికింద్రాబాద్ నియోజకవర్గంలోఏప్రిల్ 21 న ప్లీనరీ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్లీనరీ వాల్ పోస్టర్ ను ఫోరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గుండు దయానంద్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండాస్వామి, ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి,గటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ ఆర్కే భూపాల్,లక్ష్మణ్ కన్వీనర్ బోలా జగన్ యాదవ్ ,1969 ఉద్యమకారుడు ఆదేవు శివకుమార్ నేత , తోట భాస్కర్,జాంగిర్ పలువురు ఉద్యమ కారులు పాల్గొన్నారు..

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : ఉప్పల్ ఎమ్మెల్యే

కాప్రా:మేజర్ న్యూస్ : వంపుగూడలో నిర్మించ తలపెట్టిన బంగారు మైసమ్మ ఆలయాభివృద్ధికి నావంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం కాప్రా డివిజన్ పరిధిలోని వంపు గూడ కమ్యూనిటీ హాల్ వద్ద బంగారు మైసమ్మ ఆలయా భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ ఆ బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో నియోజక వర్గ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, గోపాల్, మల్లారెడ్డి,కిట్టు ఆలయ కమిటీ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# కంచ గచ్చిబౌలి 400 ఎకరాల భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

### తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు చర్యలు నిలిపివేయాలని ఆదేశం



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్లకొట్టివేతపై సుప్రీంకోర్టు స్టే విధించింది. అక్కడ జరుగుతున్న అన్ని పనులు తక్షణమే ఆపేయాలని స్పష్టం చేసింది. ఈ భూములపై దాఖలైన పిటిషన్లపై గురువారం విచారణ జరిపిన సుప్రీంకోర్టుహైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదిక పరిశీలించింది. గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ప్రభుత్వ తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చట్టాన్ని మీ చేతుల్లోకి ఎలా తీసుకుంటారని ప్రశ్నించింది. ఇది చాలా సీరియస్ విషయమంటూ వ్యాఖ్యానించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ప్రభుత్వ చర్యలు నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది.మీకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? ఇది చాలా తీవ్రమైన విషయం. చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోలేరు. మేము సుమోటోగా కేసు తీసుకున్నాం. మధ్యంతర నివేదిక కోసం రిజిస్ట్రార్ ను ఆదేశిస్తే నివేదిక అందింది. భారీ సంఖ్యలో చెట్లను నరికివేస్తున్నారు. దాదావు 100 ఎకరాల విస్తీర్ణాన్ని చెడగొట్టడానికి భారీ యంత్రాలను ఉపయోగిస్తున్నారు. కొన్ని నెమళ్ళు కూడా ఆ ప్రాంతంలో కనిపించాయి. తద్వారా అక్కడ జంతువులు ఉన్నాయన్న విషయాన్ని ప్రాథమికంగా సూచిస్తుంది. అటవీ నిర్మూలన ప్రాంతంతో పాటు ఒక సరస్సు ఉంది. ఆ సరస్సు పక్కన జింకలు కూడా ఉన్నాయి అని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రస్తావించింది.హెచ్సీయూ అడవుల్లో ఏదైనా ఉల్లంఘున జరిగితే సీఎస్దే బాధ్యత అంటూ సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. అత్యవసరంగా చెట్లను నరికివేసి కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరమేంటని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది.ఈ అటవీ ప్రాంతం నుంచి చెట్ల తొలగింపుతో సహా అభివృాఎద్ధి కార్యకలాపాలను చేపట్టాల్సిన అత్యవసర పరిస్థితి ఏంటి..?పర్యావరణానికి జరిగే నష్టం గురించి అంచనా వేశారా..? చెట్ల నరికివేతకు సంబంధింత అధికారుల నుంచి అనుమతులు తీసుకున్నారా..? అని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. పూర్తి వివరాలతో కూడిన అఫిడవిట్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 16వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టులో విచారణ వాయిదా : ఇక ఈ భూముల వ్యవహారంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యలపై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానంతదుపరి విచారణను ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేసేందుకు ఏజీ సమయం కోరటంతో వాయిదా వేసింది. అప్పటివరకు కంచ గచ్చిబౌలి భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దని బుధవారం జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను ఏప్రిల్ 7 వరకు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# వైభవంగా దక్షిణామ్నాయ శృంగేరి శారదా పీఠాధీశ్వరులు శ్రీ శ్రీ శ్రీ భారతీ తీర్థ మహా సన్నిధానం వారి 75వ జన్మదిన వేడుకలు



నల్లకుంట, మేజర్ న్యూస్:దక్షిణామ్నాయ శృాఎంగేరి శారదా పీఠాధీశ్వరులు శ్రీ శ్రీ శ్రీ భారతీ తీర్థ మహా సన్నిధానం వారి 75వ జన్మదిన వేడుకలను నల్లకుంట లోని శంకరమఠం ప్రాంగణంలో గురువారం వైభవంగా నిర్వహించార ు. ఉద యం సంప్రదాయ బద్ధంగా గణపతి హోమం జరిపారు.శారదాంబ సన్నిధిలో లక్ష కుంకుమార్చన నిర్వహించారు.అంతకు ముందు శంకరాచార్యుల సన్నిధిలో ఏకాదశ రుదభ్రిషేకం జరిపారు.వేద మంత్రాలతో ఆయుష్ హోమం నిర్వహించారు.అనంతరం భక్తి శ్రద్ధలతో గురు పాదుకా పూజ జరిపారు.ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాస మూర్తి, బ్రాంచ్ హెడ్ గోరుగంతు రవి పలువురు నగర ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : ఎమ్మెల్యే మాధవ కృష్ణారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గంలోని చెరువులు ,నాళాల అభివృాఎద్ధికి సంబంధించి గతంలో నిధులు మంజూరయ్యి పనులు ప్రారంభించిన వాటిని త్వరితగతిన పూర్తిచేసే విధంగా చూడాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కోరారు. గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి మున్సిపల్ కార్యాలయంలో అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.. రాబోయే వర్షాకాలం దృాఎష్ట్యా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకునే విధంగా ఉండాలని చర్చించారు.. ముఖ్యంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా నియోజకవర్గంలోని తొమ్మిది చెరువులు నాళాలు అభివృాఎద్ధి చేసేటప్పుడు వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఇందులో భాగంగా సున్నం చెరువుకు కల్వర్టు నిర్మించాలని అక్కడున్న స్థానికులకు సరైన ఏర్పాట్లు చూడాలని సూచించారు... అలాగే ఐడియల్ చెరువు నుంచి కూకట్ పల్లి డిపో వరకు నాలా అభివృాఎద్ధి పనులను పర్యవేక్షించి దానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు... ఫతేనగర్ లోని దీన్ దయాల్ నగర్ నాలా వద్ద అక్కడ నిరుపేదలకు ఇబ్బంది లేకుండా స్థలాన్ని సేకరించి కల్వర్టు నిర్మాణ పనులు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.. బోయిన్పల్లి అస్మత్ పేట చెరువుకు సంబంధించి రోడ్డు నిర్మాణం చేపట్టి చెరువుసుందరీకరణం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉండే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా టిడిఆర్ విషయంలో కానీ ,స్థల సేకరణ విషయంలో కానీ సమస్యలు తలెత్తకుండా అన్ని విభాగాలు సంబంధిత ఓనర్లతో చర్చించి పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దిన్, పండాల సతీష్ గౌడ్ , ముద్ద నరసింహ యాదవ్ ,పగుడాల శిరీష బాబురావు ,మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ ,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసిద్దీన్, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, హెచ్ఎండిఏ , , ఎస్ ఎన్ డి ఎఫ్ టౌన్ ప్లానింగ్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు..

# శ్రీరామ నవమి శోభాయాత్ర కొనసాగే రూట్‌ను పర్యవేక్షించిన నగర సి.పి. సి.వి.ఆనంద్

- వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన సి.పి. సి.వి.ఆనంద్
- శోభయాత్ర ప్రశాంతంగా ముగిసేందుకు సుమారు 20వేల మంది పోలీసుల మొహరింపు
- శోభాయాత్రలో డి.జె.ల స్థానంలో సౌండ్ సిస్టమ్‌ను వినియోగించండి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: శ్రీరామ నవమి శోభయాత్రను పురస్కరించుకుని ఈనెల 6వ తేదిన నిర్వహించే శోభయాత్రకు కనివిని ఏరుగనిరీతిలో సుమారు 20వేల మంది పోలీసు బలగాలను మోహరిస్తున్నామని,ప్రశాంత వాతావరణంలో శోభయాత్ర ముగిసేందుకు యాత్ర నిర్వాహకులు,, దార్మిక సంస్థలు,ప్రజలు తమకు పూర్తిగా సహకరించాలని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ కోరారు. గురువారం ఉదయం సీతారాంబాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌లో వివిధ శాఖల అధికారులతో, భాగ్యనగర్ శ్రీరామ నవమి సేవా సమితి నిర్వాహకులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ శ్రీరామ నవమి శోభయాత్ర 2010లో




ప్రారంభం అయిందని, ఈ యాత్ర అనతికాలంలోనే దేశ వ్యాప్తంగా ఎంతో ఖ్యాతిని పొందిందన్నారు. ఈ యాత్ర సీతారాంబాగ్‌నుంచి సుల్తాన్‌బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాలవరకు కొనసాగుతుం దని,ఈ యాత్రను శాంతియుతంగా,ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. హైదరాబాద్ నగర పోలీసుల తరపున ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా శ్రోభయాత్ర ప్రారంభంనుంచి ముగింపువరకు భారీ సంఖ్యలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ శోభయాత్ర ఈనెల 6వ తేదిన మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభించేవిధంగా నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని,గతంలో చోటుచేసు కున్న సంఘటనల నేపథ్యంలో శోభయాత్ర బయలుదేరే మార్గాలుకూడ చిన్నగా ఉండడంవ ల్ల, టస్కర్ వాహనాలు వెళ్ళేందుకు ఇరుకుగా ఉంటు ందని,ముందు జాగ్రత్తగా వాహనాలతో ఒకసారి ట్రయల్ రన్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీసు శాఖ తరపున డ్రోన్ల సహాయంతో బందోబస్తును పర్యవేక్షిస్తుంటామని,ఏవరైనా డ్రోన్లను వాడాలన్న ముందస్తుగా స్థానిక పోలీసు అధికారినుంచి తగిన అనుమతి తీసుకోవాలన్నారు. డి.జె.లను వాడడంవల్ల గుండె జబ్బులు, వినికిడ సమస్యలు వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వారి క్షేమంకోసం నిర్వాహకులు డి.జె.కు బదులుగా సౌండ్ సిస్టమ్‌ను వాడితే అందరికి ఎంతో బాగుంటుందన్నారు. నగర పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని ఐసిసిసి బిల్డింగ్‌లో ప్రత్యేకంగా జాయింట్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి,శోభయాత్రను నిరంతరం పర్యవేక్షిస్తుంటామని, శోభయాత్రకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా ముగియడానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. శోభయాత్ర బయలుదేరే మార్గంలో అన్ని,ప్రధాన చౌరస్తాల్లో,సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేకంగా బందోబస్తును ఏర్పాటు చేస్తామన, సి.సి.కెమెరాలనుద్వారా శోభయాత్రను పర్యవేక్షిస్తుంటామన్నారు. శోభయాత్ర నిర్వాహకులు విగ్రహాల ప్రతిమల ఏత్తులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,శోభయాత్రకు నగర సిటీ పోలీసుల అన్ని విభాగాలనుకల్పి,స్పెషల్ పోలీసులుఅంతా కల్పి సుమారు 20వేల మంది పోలీసు బలగాలతో భారీగా బందోబస్తును నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. శోభయాత్ర సందర్భంగా నేరగాళ్ళపై, షీ టీమ్,సి.సి.ఎస్. పోలీసులతో వారి క దలికలపై పూర్తి స్థాయిలో నిఘా ఏర్పాటు చేసినట్లు,జోనల్ పోలీసు అధికారుఉ,ఇతర శాఖల అధికారులు సిబ్బందితో కల్పి వాట్సాప్ యాప్ గ్రూపును తయారు చేసుకో వాలనే, నగరంలో ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకు ండా ఉండేందుకుగాను ముందస్తుగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు నగర పోలీస్ కమీసనర్ తెలిపారు. బల్దియా అడిషనల్ కమీషనర్ రఘుప్రసాద్ ప్రసంగిస్తూ శ్రీరామ నవమి శోభయాత్రకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, రోడ్ల మరమ్మతులు,వీధి దీపాలకు, ఇతర వసతులకు తగిన ఏర్పాట్లను తమ కిందిస్థాయి అధికారులు శరవేగంగా మరమ్మతు పనులు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం నగర పోలీస్ కమీసనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా శోభయాత్ర నిర్వాహకులతోకల్పి ఓపెన్ టాప్ జీప్‌లో శోభయాత్ర కొనసాగే ప్రధాన మార్గాల్లో ఆర్.అండ్ బి.,విద్యుత్,అగ్నిమాపక,108 సర్వీసు, ఆర్టీసి,జలమండలి,ఆర్టీఏ తదితర శాఖల అధికారులతోకల్పి రూట్‌ను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నగర అదనపు కమీషనర్ విక్రమ్ సింగ్ మాన్,నగర ట్రాఫిక్ అదనపు కమీషనర్ జోయల్ దేవిససౌత్-వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్,ఈస్ట్ జోన్ డి.సి.పి. డా. బి. బాలస్వామి,బల్దియా అదనపు కమీషర్ ర ఘు ప్ర సా ద్ , డి . వై . ఆర్ ఎం . ఆర్టీ సి శ్రీనివాసరావు,భఋగ్యానగర్ ఉత్సవ సమితి అధ్యక్షులు భగవంత్‌రావు,ప్రధాన కార్యదర్శి గోవింద్ రాఠి,కృష్ణ,మెట్టు వైకుంఠం,ఆనంద్ సింగ్, టిజిఎస్‌పిడిసిఎల్ సెంట్రల్ సర్కిల్ ఎస్.ఈ. వెంకన్న, ఎస్.బి. డి.సి.పి. చైతన్యకుమార్,సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రా,అమరెందర్‌రెడ్డితోపాటు ఇతర పోలీసు అధికారులు,వివిధ శాఖల కిందిస్థాయి అధికారులు,పోలీసులు పాల్గొన్నారు.

# దిల్‌సుఖ్‌నగర్ నారాయణ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే





హైదరాబాద్,మేజర్ న్యూస్ : దిల్సుఖ్నగర్ నారాయణ పాఠశాలలో గురువారం చిన్నారుల ఈ కిడ్స్ ఈ చాంప్స్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులందరూ తమ నృాఎత్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ప్రీ ప్రైమరీ పిల్లల్ని సైతం ఆట, పాట, మాటల్లో తర్ఫీదు ఇవ్వాలనే సంకత్సంతోనే ఈ కార్యక్రమం చేపడుతున్నట్లుగా తెలిపారు. తల్లిదండ్రులు ముఖ్య అతిథులు జిఎం గోపాల్ రెడ్డి , ఏజి ఎం హేమంబర్ ,ఆర్ ఐ రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ కృాఎష్ణవేణి,ఈ కిడ్స్ ఆర్ అండ్ డి మీనా, కోఆర్డినేటర్లు గాయత్రి,శిరీష, ఈ చాంప్స్ ఆర్ అండ్ డి మహేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ హాసిన్ సౌమ్య పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారంతోపాటు అవసరాలకు అనుగుణంగా మౌళిక వసతులు కల్పించేందుకు కృాఎషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా వారి ప్రాంతాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానందల దృాఎష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తామన్నారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగనున్న శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వానించారు.



# వివా అల్యూమినియం కాంపోజిట్ ప్యానెల్... హైదరాబాద్‌లో నూతన కేంద్రం ప్రారంభం




మాదాపూర్,మేజర్ న్యూస్ : వివా, ఆసియాలో అతిపెద్ద తయారీదారు మరియు మెటల్ కాంపోజిట్ ప్యానెల్స్ () సరఫరాదారు, హైదరాబాద్లో తన కొత్త ఎక్స్పీరియన్స్ సెంటర్ను గ్రాండ్గా ప్రారంభించినట్లు సగర్వంగా ప్రకటించింది. 306-, లుంబినీ జ్యువెల్ మాల్, థర్డ్ ఫ్లోర్, రోడ్ నంబర్ 2, బంజారా హిల్స్, హైదరాబాద్లో ఉన్న ఈ అత్యాధునిక సదుపాయం ఆర్కిటెక్ట్లు, డిజైనర్లు మరియు తుది వినియోగదారులకు యొక్క అత్యాధునిక ఉత్పత్తి సమర్పణల అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. ప్రారంభోత్సవంలో వివా కాంపోజిట్ ప్యానెల్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ప్రకాష్ జైన్ డైరెక్టర్లు శ్రీ నితిన్ జైన్ మరియు మిస్టర్ మయాంక్ జైన్లతో విచ్చేశారు. ఈ కొత్త కేంద్రం ప్రారంభం దక్షిణ భారతదేశంలో వివా ఉనికిని బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది, పరిశ్రమ నిపుణులకు ఆధునిక నిర్మాణ అవసరాలకు అనుగుణంగా అధిక-నాణ్యత క్లాడింగ్ సొల్యూషన్లకు నేరుగా యాక్సెస్ను అందిస్తుంది.ఈ సందర్భంగా వివా కాంపోజిట్ ప్యానెల్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ జైన్ మాట్లాడుతూ. ఇన్నోవేషన్ అనేది వివా యొక్క తత్వశాస్త్రంలో ప్రధానమైనది మరియు డైనమిక్ ఆర్కిటెక్చర్ అభివృద్ధి చెందుతున్న డిజైన్ ల్యాండ్స్కేప్కు పేరుగాంచిన హైదరాబాద్కు మా



పరిధిని విస్తరించడానికి మేము సంతోషిస్తున్నాము. మా కొత్త ఎక్స్పీరియన్స్ సెంటర్ సృజనాత్మక హబ్గా పనిచేస్తుంది, ఇక్కడ నిపుణులు మరియు కస్టమర్లు అపరిమిత డిజైన్ అవకాశాలను అందించే మా నిబద్ధతతో కూడిన విస్తృతమైన ఉత్పత్తులను అందించగలము. మా విస్తృత శ్రేణి సొల్యూషన్స్ ద్వారా ప్రీమియం నాణ్యత, మన్నిక సౌందర్య ఆకర్షణ.హైదరాబాద్ ఎక్స్పీరియన్స్ సెంటర్ శాంటా ఫే, టార్నిష్ మెటలమ్, నేచురల్ స్టోన్, అలు జింటో, ఎల్ జింక్, లస్ట్రే, డి మేడెరా మరియు గెలాక్సీ సిరీస్లతో సహా వివా యొక్క అత్యంత కావలసిన సిరీస్లను ప్రదర్శిస్తుంది. ఈ ఉత్పత్తి శ్రేణులతో పాటు తన రెండు కొత్త సిరీస లౌవర్స్ సాలిడ్ ని కూడా ప్రారంభించింది. దాని వినూత్న ఉత్పత్తి శ్రేణి మరియు నిపుణుల సంప్రదింపులతో, ప్రపంచ స్థాయి క్లాడింగ్ సొల్యూషన్లను కోరుకునే వారికి ఈ కేంద్రం కీలక గమ్యస్థానంగా మారనుంది.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి : ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శ్రీరామనవమికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు అధికారులకు సూచించారు. ఈనెల 6 వతేదీన శ్రీరామనవమి సందర్భంగా కూకట్ పల్లి రామాలయంలో శ్రీరామనవమి ఏర్పాట్లుకు సంబంధించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఎక్కడికి అక్కడ సూచి బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు ముందే తెలిపే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులకు శాంతిభద్రతల విభాగం అధికారులకు తెలిపారు. అలాగే శానిటేషన్ విషయంలో వేసవి తాపం పెరిగిన కారణంగా మంచినీరు ప్రతి ఒక్కరికి అందేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే నాలుగవ తేదీ నుంచి ఆలయాన్ని విద్యుత్ దీప అలంకరణతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని తగిన ఏర్పాట్లు చేయాలని ఆలయ ఈవో , చైర్మన్ లకు సూచించారు. అదేవిధంగా వచ్చిన భక్తులకు భోజన ఏర్పాట్లు ..ప్రసాదం అందేలా... అలాగే ఎంతమంది వచ్చినా ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ...436 ఏళ్ల చరిత్ర గల ఈ కూకట్ పల్లి రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడును అని భక్తులందరూ కూడా ఈ వేడుకలకు విచ్చేసి ఆ సీతారామ చంద్రుల కృపకు పాత్రులు కాగలరని కోరారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రోజా దేవి రంగారావు, మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు , పగుడాల బాబురావు ,చైర్మన్ తులసిరావు, ఆలయ ఈవో ఆంజనేయులు ..ఆలయ స్తపతి వల్లి నాయకం.. కూకట్ పల్లి శివాలయం మాజీ చైర్మన్ సూర్యారావు.. ఆలయ సిబ్బంది శానిటేషన్, ట్రాఫిక్, జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ యూనియన్ దై-ఇచి లైఫ్ ఇన్సూరెన్స్ ప్రపంచ పాదముద్రను విస్తరణ అంతర్జాతీయ జీవిత బీమా సొల్యూషన్ ప్రారంభం

హైదరాబాద్: మేజర్న్యూస్; యూనియన్ డాయి - ఇచి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఎస్ యు డి, లైఫ్ , 2009 నుండి భారతదేశంలో నమ్మకమైన పేరు గాంచిన లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ, గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్ సిటీ లో ఐ ఎఫ్ ఎస్ సి ఇన్సూరెన్స్ ఆఫీస్ స్థాపించి, తన గ్లోబల్ ఉనికిని విస్తరించింది. ఇది భారత్ యొక్క తొలి అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రం. ఈ వ్యూహాత్మక నిర్ణయంతో, ఎస్ యు డి, లైఫ్, తన ఆర్థిక సలహాలో నైపుణ్యం కలిగిన ప్రత్యేక పంపిణీ బృందం ద్వారా, విదేశీనివాసి భారతీయులు , భారతీయ మూలస్తంభాల వ్యక్తులు నివాసిత భారతీయులకు యు ఎస్ డాలర్ లో డెనామినేటెడ్ లైఫ్ ఇన్సూరెన్స్ పరిష్కారాలను అందించేందుకు సిద్ధమైంది. ఈ విస్తరణ లో భాగంగా, ఐ ఎఫ్ ఎస్ సి తన ప్రారంభ అంతర్జాతీయ ఉత్పత్తి అయిన ఐ ఎఫ్ ఎస్ సి ఇంటర్నేషనల్ వెల్త్ క్రియేటర్ ను పరిచయముచేసింది. ఇది ఒక యూనిట్ లింక్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్ , ఇది జీవన బీమా రక్షణను మరియు సంపద సృష్టి అవకాశాలను అందించడానికి రూపొందించబడింది. ఈ వినూత్న ప్లాన్, పాలసీహోల్డర్లను ఐదు విభిన్న అంతర్జాతీయ నిధుల్లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రేరేపిస్తుంది,




వీటిలో ఐ ఎఫ్ ఎస్ సి గిఫ్ట్ యు ఎస్ ఈక్విటీ ఫండ్, ఐ ఎఫ్ ఎస్ సి గిఫ్ట్ గ్లోబల్ ఈక్విటీ ఫండ్, ఐ ఎఫ్ ఎస్ సి గిఫ్ట్ యు ఎస్ ట్రెజరీస్ ఫండ్, ఐ ఎఫ్ ఎస్ సి గిఫ్ట్ ట్రెజరీ ఫండ్ ఐ ఎఫ్ ఎస్ సి గిఫ్ట్ కమోడిటీస్ ఫండ్ఉన్నాయి. ప్రతి నిధి, మారుతున్న ఆర్థిక లక్ష్యాలు మరియు ప్రమాదం స్వీకరించడానికి సరిపోయేలా రూపొందించబడింది. ఇది పిల్లల యొక్క అంతర్జాతీయ దేశీయ విద్య కోసం నిధులు సురక్షితం చేయడం, స్వర్ణ సంవత్సరాల కోసం ప్రణాళిక రూపొందించడం లేదా ఆర్థిక భద్రతా జాలాన్ని నిర్మించడం వంటి లక్ష్యాలను సాధించేందుకు ఈ ప్లాన్ లాభదాయకంగా ఉండే, మార్కెట్-లింక్డ్ పెట్టుబడుల విధానాన్ని అందిస్తుంది, అంతర్జాతీయంగా లింక్ చేసిన జీవిత బీమా పరిష్కారాలను అందిస్తూ, కంపెనీ మారుతున్న కస్టమర్ల ఆకాంక్షలతో సరిపోయే ఆర్థిక భద్రత మరియు వృద్ధి అవకాశాలను అందించడంపై తన నిబద్ధతను పునఃస్థాపించింది.

## భారీ వర్షం.. జనజీవనం అస్తవ్యస్తం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి మల్కాజిగిరిలో జనజీవనం అస్తవ్యస్తమైంది. వివిధ కాలనీలో వరద నీరు నిలిచిపోయి స్థానికులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడ, చిన్మయ కాలనీ, న్యూ వేంకటేశ్వర నగర్ లలో మోకాలు లోతు నీళ్ళు చేరాయి. అదే విధంగా పలు లోతట్టు ప్రాంతాలు జలమయ మైనాయి

## శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనవల్సిందిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఆహ్వానం అందజేత



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదిన సుమారు 300 సంవత్సరాల చరిత్రగల సీతారాంబాగ్‌లోని చారిత్రాత్మకమైన శ్రీసీతారాముల దేవాలయంలో ఎంతో అంగరంగా వైభవంగా నిర్వహించే శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొనాలంటూ బుధవారం సమితి అధ్యక్షులు డా. భగవంత్‌రావు,ప్రధాన కార్యదర్శి గోవింద్‌రాఠి,ఉపాధ్యక్షులు,బేగంబజార్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మెట్టు వైకుంఠం,కోశాధికారి శ్రీరామ్ వ్యాస్,సభ్యులు రామారాజు,విశ్వ హిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామిలుకల్సి రాజ్‌భవన్‌కువెళ్ళి ప్రత్యేకంగా రాష్ట్ర గవర్నర్ శ్రీజిష్ణుదేవ్ వర్మగారినికల్సి ఆహ్వాన పత్రం అందజేసి,శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొనాలని విన్నవించారు.

## అంతర్‌రాష్ట్ర ఆన్‌లైన్ సట్టా నిర్వాహకులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః అంతర్‌రాష్ట్ర సట్టా నిర్వాహకులను టాస్క్‌ఫోర్స్,ఈస్ట్ జోన్ టీమ్,చిలకలగూడ పోలీసులుకల్సి,సట్టా నిర్వహిస్తున్న నలుగురు నిర్వాహకులను పట్టుకుని,వారివద్దనుంచి సుమారు 4లక్షల విలువైన నగదు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....పెనుగొండ సదాశివుడు(32),మాడిశెట్టి యాదగిరి(40),ఏలుగు కార్తీక్ (23),ఫైజాన్ ఖాన్(25)లుకల్సి అంతర్‌రాష్ట్ర సట్టాను రహస్యంగా నిర్వహిస్తున్నారు. ఈ సట్టాను నడిపేవారిలో వరంగల్‌లోని హసన్‌పర్తికి చెందిన ఏలదండి రాజేందర్ తన ఇంట్లోనే ఆన్‌లైన్‌లో సట్టా బెట్టింగ్‌ను నిర్వహిస్తూ తప్పించుకుని తిరుగుతుండేవాడని,గత మూడేళ్లుగా చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోనే అద్దెకు ఇల్లు తీసుకుని, ఇంట్లోనే సట్టా ను నిర్వహిస్తున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయంగా తగిన సమాచారం లభించడంతో, తమ పోలీసులు ప్రత్యేకంగా చిలకలగూడ పోలీసులతోకల్సి ఇంటిపై దాడిచేసి, నలుగురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి 1,07,200 నగదు,ల్యాప్‌టాప్,ప్రింటర్,క్యాలిక్యూలేటర్ తదితర వస్తువులన్నికల్సి సుమారు 4లక్షల మేరకు విలువైన వాటిని స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఈస్ట్ జెన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఏ. నాగార్జున,ఎస్.ఐ.లు ఎం. అనంతాచారి, ఎస్.కరుణాకర్‌రెడ్డి, పి. నాగ రాజుతోపాటు ఈస్ట్‌జోన్ టీమ్,చిలకలగూడ పోలీసులు పాల్గొన్నారు.

## అంబర్‌పేట్ ఆసుపత్రిలో 30 పడకల భవన నిర్మాణ పనులను త్వరగా చేపట్టండి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంబర్‌పేట పట్టణ సామాజీక ఆరోగ్య కేంద్రంలో రూ.కోట్ల వ్యయంతో నిర్మించనున్న 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను త్వరగా చేపట్టాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం అంబర్‌పేట్ ఎంసిహెచ్ కాలనీలోగల పట్టణ సామాజీక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా వైద్య సేవలకోసం ఆసుపత్రికిక వచ్చిన గర్భిణీలతో మాట్లాడి,ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో డయాలాసిస్ సెంటర్,ఇంజక్షన్ రూమ్‌లను తనిఖీచేసి, రిజిస్టర్‌లను ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో రూ.ఐదు కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి, త్వరగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలోనున్న చెట్లను వేరే చోటికి తరలించాలని ఫారెస్ట్ రెంజ్ ఆఫీసర్‌ను సూచించారు. ఆసుపత్రి ప్రక్కనగల భవన యాజమానులు ఆసుపత్రి ఆవరణలో చెత్తవేసే వారిపై జరిమానా వేయాలని,వినకపోతే,వారిమీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో ఉన్న ఆసియన్ ప్లాంట పనిచేసలా చూడాలని డి.సి.హెచ్.ఎస్.ను ఆదేశించారు. ఆసుపత్రికి కావల్సిన పరికరాల గురించి తగిన ప్రతిపాదనలు సమర్పించాలని,ఆసుపత్రిలో సానిటేషన్ మెరుగ్గా ఉండేలా బల్దియా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎంహెచ్ ఓ డా. వెంకటి, డి.సి.హెచ్.ఎస్.రాజేందర్,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె.రామకృష్ణ, డి.ఈ.ఈ. జగదీష్ ప్రసాద్, శివ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ దక్షిని,రేంజ్ ఆఫీసర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.





కూకట్పల్లి నియోజకవర్గ బాలాజీ నగర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐజాక్స్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ను ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వాహకులు మాట్లాడుతూ, ఆయుర్వేద వైద్యం ప్రపంచంలోనే అత్యంత పురాతనమైనదని అన్నారు. అయితే ప్రస్తుతం అది కొంత వెనకబడినట్లు కనిపిస్తోందని తెలిపారు. ఆయుర్వేదం ద్వారా ప్రతి వ్యాధికీ సమర్థమైన చికిత్స అందించవచ్చని వివరించారు. ఆస్పత్రిలో పంచకర్మ ట్రీట్మెంట్, గ్యాస్ట్రైటిస్, సోరియాసిస్ వంటి సమస్యల కోసం ప్రత్యేక చికిత్సలు అందుబాటులో ఉంచామని చెప్పారు. గత 15 ఏళ్లుగా ఆయుర్వేద రంగంలో అనుభవాన్ని సంపాదించామని, ఇప్పుడు అత్యాధునిక సౌకర్యాలతో ఈ ఆసుపత్రిని ప్రారంభించామని తెలిపారు... ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు..

## వనస్థలిపురం రామాలయంలో ప్రారంభమైన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి 27వ బ్రహ్మోత్సవాలు

### 1008 కలశములతో మూలమూర్తులకు అభిషేకం - అలంకరణ





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం హిల్ కాలనీలోని రామగిరి క్షేత్రంలో నెలకొన్న రామాలయంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి 27వ బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం 9 గంటలకు 1008 కలశములతో మూల మూర్తులకు అభిషేకం, అలంకరణ కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం 4.30 గంటలకు లక్ష పుష్పార్చన, అంకురార్పణ, యాగశాల ప్రవేశ కార్యక్రమాలు జరిపించారు. శుక్రవారం ధ్వజారోహణం, బలిహరణం, సాయంత్రం శేష వాహన సేవ కార్యక్రమాలు ఉంటాయని భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆలయ కమిటి ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు టి. లక్ష్మారావు, ప్రధాన కార్యదర్శి చింతల రవికుమార్, కోశాధికారి పద్మనాభరావు, సహాయ కార్యదర్శి భవాని ప్రమోదర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్, డ్రైనేజ్ సమస్యలు పరిష్కరించాలని వినతి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి 138 డివిజన్ పరిధిలోని ఈశ్వర్ నగర్ కాలనీలో రోడ్, డ్రైనేజ్ సమస్యలు పరిష్కరించాలని స్థానికులు గురువారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. తప్పకుండా ఆయా సమస్య లను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు వంశీ ముదిరాజ్, కాలనీ వాసులు నాగరాజ్ గౌడ్, బాల్ రెడ్డి, అలుగారయ్య, ఎడ్వర్డ్, నవీన్, పింటూ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా... ఈద్ మిలాప్...





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి ఉల్ఫత్ నగర్ మజీద్ కమిటీ అధ్యక్షుడు, బీఆర్ ఎస్ మల్కాజిగిరి సర్కిల్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి హబీబుద్ధీన్ ఆధ్వ ర్యంలో రంజాన్ 'ఈద్ మిలాప్' కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించారు. గురువారం ఆయన మౌలాలి నుంచి బీఆర్ఎస్ నాయ కులతో తరలి వెళ్లి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి ఆయనకు 'షీర్ కుర్మా' అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే, ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిశోర్, బీఆర్ఎస్ నాయకులు అమీనుద్ధీన్, ఉప్రశీ, నవాబ్,షరీఫ్, షౌకత్,అక్బర్ బాషా, అజీము ద్ధీన్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామనవమి వేడుకలకు ఆహ్వానం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధుయాసి గౌడ్ ని శ్రీరామనవమి వేడుకలకు ఆహ్వానించారు. గురువారం మనసురాబాద్ డివిజన్ వీరన్న గుట్ట వాసులు ఆయనను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో కాలనీ ప్రజలు నగేష్, బాను, మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృాఎష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## సమస్య పరిష్కరించండి సారు




హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని స్వాతి రెసిడెన్సీ దగ్గర ట్రంక్ లైన్ పనులు ఆగిపోవడంతో చుట్టుపక్కల ఉన్న కాలనీవాసులు(బాలాజీ నగర్, ఫేస్.2, లక్ష్మీ భవాని కాలనీ, టీ నగర్, కె.వి.ఎన్.రెడ్డి కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ,అంజలి రెసిడెన్సీ, స్వాతి రెసిడెన్సీ, లక్ష్మీ ప్రసన్న కాలనీ, ఆదర్శ్ నగర్, పవన్ గిరి, ఎల్లారెడ్డి ఫేస్.2 తదితర కాలనీలు)వచ్చి ట్రంక్ లైన్ సమస్యలు పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ట్రంక్ లైన్ ఔట్ లెట్ పనుల్లో కాలనీవాసులు ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. తప్పకుండా మరోసారి మాట్లాడి ట్రంక్ లైన్ ఔట్ లేట్ ఎర్పాటు చేయించి మీకు డ్రైన్స్ సమస్యలు తీర్చుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,అనిల్ కుమార్ పలు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతి పై జ్యుడిషియల్ దర్యాప్తు చేయాలి.... క్రైస్తవ సంఘాల నాయకులు



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృాఎతి విషయంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయనీ, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, ఆయన మృాఎతి కి గల అసలైన కారణాలను ప్రభుత్వం బయటపెట్టాలని మాజీ ఐపీఎస్ అధికారి బాబు రావు డిమాండ్ చేశారు.. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో పలువురు క్రైస్తవ సంఘాల నాయకులు , పాస్టర్ల లతో కలిసి ఆయన మాట్లాడుతూ. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పాస్టర్ ప్రవీణ్ మృాఎతి పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రవీణ్ కుమార్ ను హత్య చేసి ఉంటారని ఆయన అభిమానులు అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు.

ఈ కేసులో అసత్య ప్రచారాలను వ్యాప్తి చేయడానికి కొన్ని వర్గాలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అలాంటి అపోహలను నివారించడానికి క్రైస్తవ సంఘాల నాయకులు స్పందించవద్దని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు . ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అనుమానాలను తొలగించేందుకు ప్రవీణ్ కుమార్ ఇంటి వద్ద నుండి బయలుదేరిన సమయానికి సంబంధించి సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించాలని అప్పుడు పూర్తి నిజానిజాలు బయటకు వస్తాయని ఆయన అన్నారు. అంతేకాకుండా, మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ కేసుపై ముగ్గురు సిట్టింగ్ జడ్జితో ప్రత్యేక దర్యాప్తు చేయించాలని , దీనితో ప్రవీణ్ కుమార్ మృాఎతి గురించి ప్రభుత్వం సరైన దిశలో దర్యాప్తు చేస్తుందన్న అభిప్రాయం కలుగుతుందన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి సామ్యూల్ఆ నంద్ కుమార్ మాట్లాడుతూ, ఈ ఘటనపై మీడియా ట్రయల్ జరుగుతుండడం విచారకరమని, నిజమైన విషయాలను న్యాయ విచారణ ద్వారా ప్రజలకు తెలియజేయాలని అభిప్రాయపడ్డారు. సమావేశం లో శ్రీ విద్యా స్రవంతి, పాస్టర్ మోహన్ బాబు, విల్సన్ సింగం , దీపక్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో కురిసిన ఓ మోస్తరు భారీ వర్షానికి రోడ్లు జలమయం

▸▸ భారీగా ట్రాఫిక్ స్తంభన-ద్విచక్రవాహనాదారుల ఇబ్బందులు ▸▸ లోతట్టు ప్రాంతాల్లో రోడ్లు జలమయం-డిఆర్ఎఫ్ సిబ్బంది సకాలంలో రంగంలోకి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃగురువారం మధ్యాహ్నం సమయంలో ఆకస్మాత్తుగా కురిసిన భారీ వర్షానికి ఒక్కసారిగా జంట నగరంలోని పలు రోడ్లు జలమయం అయ్యాయి. ప్రధాన ంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఇక ద్విచక్రవాహనాదారుల ఇబ్బందులు చెప్పలేనిది. ఏండకాలంలోనే కురిసిన ఓ మోస్తారు వర్షానికి నగరంలోని పలు ప్రాంతాల్లోని రోడ్లు జలమయం అయ్యాయి. అదే వర్షాకాలంలో కురిసే వర్షానికి పరిస్థితి ఏలా ఉంటుందో ఒక్కసారి అర్థం చేసుకోవచ్చు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాల్లోగల హోటళ్లు,టిఫిన్ సెంటర్లు,ఫంక్షన్ హాళ్ళ యాజమాన్యాలు ప్రత్యేకంగా సివరేజీ ఛాంబర్ను ఏర్పాటు చేసుకోకపోవడం, ఇష్టంవచ్చిన రీతిలో మ్యాన్హోళ్ళలోనే వ్యర్థ వస్తువులు పడవేయడం,వర్షపునీటి కాలువ మ్యాన్హోళ్ళ రంధ్రాలను పూర్తిగా శుభ్రం చేయకపోవడం,ఒకవేళ శుభ్రం చేసినప్పటికి, స్థానికంగానున్న వారు వ్యర్థ పదార్థాలు వేయడంవల్లనే చిన్నపాటి వ ర్షానికే రోడ్లు జలమయ మవుతున్నాయి. కార్వాన్ మొఘుల కా నాలా రింగ్ రోడ్డువద్ద భారీగా నిలిచి పోవడంలో ట్రాపిక్కు తీవ్ర అంతరాయం కలుగడమేగాక, వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. ఈ సందర్భంగా ద్విచక్రవా హనా దారులు,



పాదాచారులుకూడ పడరానిపాట్లు పడవల్సి వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో డి.ఆర్.ఎఫ్. సిబ్బంది రంగంలోకి దిగి గడ్డ పారలతో మ్యాన్హోళ్ కవర్లను ఏత్తి వర్షం నీరు మ్యాన్హోల్ లోపకిలికి వెళ్ళేవిధంగా తమవంతు కృషి చేశారు. అక్కడక్కడ ట్రాఫిక్ పోలీసులుకూడ ట్రాఫిక్ స్తంభించకుండా ఉండేందుకుగాను తమవంతు పాత్రను పోషించారు.

# మే 23న బీసీల ధర్మ యుద్ధభేరి

రాజకీయ కలయికలకు అతీతంగా బీసీల ఐక్యత అవసరం: రాజారాం యాదవ్




సోమాజిగూడ/మేజర్ న్యూస్:బీసీ రిజర్వేషన్లను 42%కి పెంచాలని, అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులను వెంటనే గవర్నర్కు పంపించాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు. మే 23న బీసీల ధర్మయుద్ధ భేరి ప్రారంభమవుతుందని ఆయన వెల్లడించారు.

హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంపై పోరాటానికి ముందు రాష్ట్రంలోనే బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని సూచించారు. బీసీల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని హెచ్చరించారు.

నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ విజిఆర్ నారగోని మాట్లాడుతూ, బీసీలను మోసం చేసేందుకు ప్రభుత్వం కొత్త వాదనలు తెస్తోందని విమర్శించారు. 9వ షెడ్యూల్లో చేర్చినా రిజర్వేషన్ల భద్రతకు గ్యారెంటీ లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల ఐక్య వేదిక నేతలు మేకల కృాఎష్ణ, మేకల లలిత యాదవ్, ఓరుగంటి వెంకటేష్ గౌడ్, సాలూరి రామకృాఎష్ణ, వాసుకే యాదవ్, బేరి రామచంద్ర యాదవ్, ఆర్కే సాయన్న తదితరులు పాల్గొన్నారు. బీసీలకు అన్యాయం చేస్తే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్కు గుణపాఠం చెబుతామని బీసీ సంఘాల నేతలు హెచ్చరించారు.

### తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక దొడ్డి కొమురయ్య : ఝూన్సీ రాణి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్లో గురువారం దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి ఝూన్సీ రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ధ్రువపత్రాల కోసం తాహసిల్దార్ కార్యాలయం ముందు ప్రజల పడిగాపులు

★ పొంతన లేని సమాధానం చెబుతూ ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు ★ 15 రోజులు దాటిన కులం, ఆదాయం సర్టిఫికెట్లు రాని వైనం



ధారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03)ః కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువత ఉపాధి కోసం ప్రవేశపెట్టిన పథకానికి మంచి స్పందన వస్తుంది. ప్రభుత్వం రాయితీతో కూడిన యూనిట్లు మంజూరు చేయడంతో నిరుద్యోగ యువత ఆసక్తి చూపుతున్నారు. ఏదైనా ఒక ఉపాధి మార్గంతో తమ సొంత కాళ్లపై నిలబడాలన్న ఆశతో దరఖాస్తు చేస్తున్నారు. అయితే ఈ పథకం దరఖాస్తు చేసుకునేందుకు యువత అవసరమైన సర్టిఫికెట్లు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ పథకం కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు కు కులం,ఆదాయం సర్టిఫికెట్లు జతపరచాలని చెప్పింది. దీంతో ప్రజలు సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకొని, ఆ దరఖాస్తులను తాసిల్దార్ కార్యాలయంలో ఇవ్వగా 15 రోజులు గడుస్తున్నా తహసిల్దార్ కార్యాలయంలోని సిబ్బంది నిర్లక్ష్యంతో పనులు జరగడం లేదు. దీంతో ప్రజలు తమ సొంత గ్రామాల నుండి పనులు వదిలి పెట్టుకొని తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి చెట్ల కింద పడి కాపులు కాస్తున్నారు. మరికొందరు దరఖాస్తుదారులు మా సర్టిఫికెట్లు ఎప్పుడు వస్తాయని సిబ్బందిని ప్రశ్నించడంతో వారు మాకు తెలవదని కంప్యూటర్ ఆపరేటర్ లేదని, సైట్ రావడం లేదని నిర్లక్ష్యపు సమాధానాలు చెప్పడంతో ప్రజలు నిరాశతో తిరిగి తమ గ్రామాలకు వెళ్ళిపోతున్నారు. మరోవైపు పథకానికి గడువు ముగుస్తుందని మరికొందరు తాసిల్దార్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. పథకానికి గడువు ఈనెల 14 వరకు పొడగించినా కూడా ఇంకా తమ సర్టిఫికెట్లు రాకపోవడంతో యువత పథకాన్ని కోల్పోతామేమోనని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుచున్నారు.

# సోషల్ తన దూస్రాస్టేడియం అనుభవంతో స్టేడియం లాంటి మ్యాచ్ డే ఎనర్జీ




హైదరాబాద్: మేజర్ఏ న్యూస్; భారతదేశానికి ఇష్టమైన క్రికెట్ సీజన్ పూర్తి స్వింగ్లో తిరిగి రావడంతో, సోషల్ మార్చి నుండి మే 2025 వరకు దాని దూస్రాస్టేడియం వైబ్లను తిరిగి తీసుకువచ్చే అంతిమ మ్యాచ్-డే గమ్యస్థానంగా మారడానికి సిద్ధమవుతోంది. లీనమయ్యే క్రికెట్ వీక్షణ అనుభవం కోసం అభిమానులను ఒకచోట చేర్చడానికి రూపొందించబడిన సోషల్, భారతదేశం అంతటా దాని అవుట్లెట్లను పెద్ద-స్క్రీన్ మ్యాచ్ స్క్రీనింగ్లు, జట్టు-ప్రేరేపిత అలంకరణ మరియు భాగస్వామ్య ఆనందం కోసం రూపొందించిన క్యూరేటెడ్ ఫుడ్ మరియు పానీయాల మెనూతో కూడిన ఉత్సాహభరితమైన కేంద్రాలుగా మారుస్తోంది. ఫ్యాన్కోడ్తో భాగస్వామ్యంతో, సోషల్ ఉత్తేజకరమైన వస్తువుల బహుమతులు మరియు ట్రివియా పోటీల వంటి ఇంటరాక్టివ్ కార్యకలాపాలను కూడా అందిస్తుంది, మొదటి బంతి నుండి చివరి ఓవర్ వరకు ప్రతి క్షణం పొరుగున ఉన్న స్టేడియం యొక్క శక్తితో అనుభవించేలా చేస్తుంది ఒక ఉన్నత క్రికెట్ విందు: సోషల్ యొక్క షేర్డ్ ప్లేటర్లు పానీయాలు. సోషల్ సరికొత్త క్రికెట్ సీజన్ మెనూను రూపొందించింది, మ్యాచ్-రోజు సమావేశాలకు అనువైన రుచితో నిండిన షేర్డ్ ప్లేటర్ల ఎంపికను అందిస్తోంది. అభిమానులు స్మోకీ మరియు రసవంతమైన అబ్రా కబాబ్ రా ప్లేటర్, మధ్యధరా-ప్రేరేపిత అచ్మేడ్స్ మెజ్జ్ ప్లేటర్, బోల్డ్ మరియు మండుతున్న కిల్లర్ కబాబ్ ప్లేటర్, క్రిస్పీ మరియు జ్యుసి వింగ్స్ ప్లేటర్ మరియు సంతృాఎప్తికరమైన షావర్మా, యో మామా ప్లేటర్ను ఆస్వాదించవచ్చు. భాగస్వామ్యం కోసం రూపొందించబడిన ఈ వంటకాలు స్నేహితులు మరియు తోటి క్రికెట్ ఔత్సాహికులతో ఆట చూసే సామూహిక అనుభవాన్ని మెరుగుపరుస్తాయి.

# ఐజెక్స్ ఆయుర్వేదిక్ ఆస్పత్రి లోని పలు విభాగాలను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు




కూకట్పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐజెక్స్ ఆయుర్వేదిక్ ఆస్పత్రి లోని పలు విభాగాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ నాయకులు వడ్డేపల్లి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు మాట్లాడుతూ, ఆయుర్వేద వైద్యం ప్రపంచంలోనే అత్యంత పురాతనమైనదని, అయితే ప్రస్తుతం అది కొంత వెనకబడినట్లు కనిపిస్తోందని తెలిపారు. ఆయుర్వేదం ద్వారా ప్రతి వ్యాధికీ సమర్థమైన చికిత్స అందించవచ్చని వివరించారు. ఆస్పత్రిలో పంచకర్మ ట్రీట్మెంట్, గ్యాస్ట్రైటిస్, సోరియాసిస్ వంటి సమస్యల కోసం ప్రత్యేక చికిత్సలు అందుబాటులో ఉంచామని చెప్పారు. గత 15 ఏళ్లుగా ఆయుర్వేద రంగంలో అనుభవాన్ని సంపాదించామని, ఇప్పుడు అత్యాధునిక సౌకర్యాలతో ఈ ఆసుపత్రిని ప్రారంభించామని తెలిపారు.

### ఆశా వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలంటూ ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్కు వినతిపత్రంను అందజేసిన సి.ఐ.టి.యు. ఆశా నేతలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేల ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని,ప్రమోషన్,పి.ఎఫ్.,ఈ.ఎస్.ఐ.,ఉద్యోగ భద్రత తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం కోఠిలోని ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ రాజేశంను ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి,రాష్ట్ర కోశాధికారిణి పి. గంగామణిలుకల్సి వినతిపత్రం అందజేశారు.